అంబేశ్వరఆయుర్వేదఫార్మసీ (రిజిస్టర్డు)
సర్వధాతురసాయనం
రక్తవృద్ధిబలము
చేకూర్చునదివ్యమూలికా
ఫలరసాయనం
కేటాగునకునేడేవాయిండి
హెడ్ ఆఫీసు - మార్కుపురు
ప.గో. జిల్లా
పరిణామశూలహరి
పరిణామశూలలకు
దివ్యౌషధము
250సంవత్సరాలనుండి ఆయుర్వేదఔషధములులభించును

ఆంధ్రపత్రిక

30 2253
Regd No H. 506. FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51, సంచిక 310

పెళ్లయినవారు
లండన్ బ్రాండ్ వారి
బ్రూటాన్లా
త్రాగండి!
ఇండియా క్లీనింగ్ ఇండస్ట్రీస్
విజయవాడ
ఉత్తరదేశపు పిజంట్లు
ఆక్మి ట్రేడ్ ఏజన్సీస్
విజయవాడ

విజయవాడ, సోమవారం 15-2-1965 THE ANDHRA PATRIKA MORNING • 6 పుటలు : 8 పైసలు

ప్రాయోపవేశ విరమణకు వినోబాభావే పరతు

అయిష్టులపై హిందీ లేదా ఇంగ్లీషును రుద్దరాదని స్పష్టీకరణ

నాగపూర్, ఫిబ్రవరి 14

తన త్రిసూత్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ఆమోదించి నప్పుడు మాత్రమే తాను మూడు రోజుల క్రితం ప్రారంభించిన ప్రాయోపవేశాన్ని విరమించి గలనని ఆచార్య వినోబాభావే నేడు కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాకు తెలియ జేశారు.

ఆచార్య వినోబాభావేతో గంట సేపు సమావేశం జరిపిన అనంతరం శ్రీ గుల్జారీలాల్ నందా పత్రికలవారితో మాట్లాడుతూ భాషా సమస్యపై ప్రభుత్వం రూపొందించిన విధానానికి ఆచార్యభావే ఇష్టపడినట్లు కనుపడుతున్నదని అన్నారు.

కాని తన ప్రాయోపవేశాన్ని విరమించాలని కోరిన పక్షంలో తన త్రిసూత్ర కార్యక్రమం ప్రభుత్వం ఆమోదించాలని భావే కోరారని శ్రీ నందా చెప్పారు. ఆచార్య భావే సూచించిన మూడు సూత్రాలు ఇవి:

"భాషా సమస్య పరిష్కారానికి హింసాయుత చైతన్యానికి విడనాడాలి.

2) హిందీ భాషేతర ప్రాంతాల ప్రజలపై హిందీని బలవంతంగా రుద్దరాదు.

3) హిందీ భాషా ప్రాంతాల ప్రజలపై ఇంగ్లీషును రుద్దరాదు.

కేంద్ర దేశీయాంగ మంత్రి నేటి మధ్యాహ్నం విమానంలో నాగపూర్ వెళ్లి భావేను కలుసుకొనే నిమిత్తం అక్కడనుంచి వార్ధాలోని పౌనార్ ఆశ్రమానికి వెళ్లారు.

మద్రాసు ముఖ్య మంత్రి నేడు వచ్చిన వర్తమానం పట్ల ఆచార్య భావే సంతృప్తి పడినట్లు తాను అభిప్రాయ పడ్డానని శ్రీ నందా అన్నారు.

భక్తపల్లలం ఆచార్య భావేకు పంపిన సందేశంలో తాను త్రిసూత్ర కార్యక్రమాన్ని ఆమోదిస్తున్నానని వెంటనే ప్రాయోపవేశం విరమించవలసిందని భావేకు విజ్ఞప్తి చేశారు.

ఇతర రాష్ట్రాల ముఖ్య మంత్రులు కూడా ఈ త్రిసూత్ర కార్యక్రమాన్ని ఆమోదించాలని భూదానయజ్ఞకుడు శ్రీభావేకోరుతున్నారని శ్రీ నందా అన్నారు.

సర్వోదయ నాయకుని షరతుపై వెంటనే వ్యాఖ్యానించ జాలక పోయిన కేంద్ర దేశీయాంగ మంత్రి నాటి రాత్రి టెలిఫోన్ ద్వారా ప్రధాన మంత్రి, కాంగ్రెస్ అధ్యక్షులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమాలోచనలు జరుపడానికి యత్నిస్తున్నారు.

—:o:—

కేంద్ర మంత్రివర్గం పరిశీలన వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 : అధికారభాష విషయమై ఉత్పన్నమైన పరిస్థితినిగూర్చి ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తమ మంత్రివర్గ సహచరులతో నేడు మళ్లీ 40 నిమిషాలసేపు సమాలోచనలు జరిపారు.

ముఖ్యమంత్రులు ఈ 23, 24 తేదీలలో సమావేశమై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేవరకూ, హిందీభాషేతరులకు కల్పించదగు రక్షణల విషయమై ఎలాంటి నిర్ణయం చేయరాదని మంత్రివర్గ సభ్యులు స్థూలంగా అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

"భాషా సమస్యపై నేనొక్కడనే పోరాడతాను"

రాజగోపాలాచారి ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 14: ఒక హెచ్చరిక చేత కొంతమంది సహచరులతో తాను ఒక్కడే భాషా సమస్య పై పోరాటం సాగించగలనని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి ప్రకటించారు.

మోతీలో జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ సమస్య తన మెదడును పూర్తిగా ఆక్రమించి ఉన్నదని అయితే ధనిస్తే తాను ఇష్టపడేదీ చెప్పజాలనని ఆయన అన్నారు.

"ఇప్పుడు నేను స్వతంత్ర పార్టీ వేదికపై మాట్లాడుతున్నాను. ఈ పార్టీపై ఈ సమస్య బరువు మోపటం నాకు ఇష్టం లేదు. జాతీయ ఆర్థికాభివృద్ధి, దేశ భద్రత వంటి విషయాలపై పార్టీ తన దృష్టి కేంద్రీకరించాలి. ప్రస్తుతం చిల్లర విషయాలను నేను చూడకోరగలను" అని ఆయన అన్నారు.

స్వతంత్ర పార్టీ ఇప్పటినుండే ఎన్నికలగురించి ఆలోచిస్తూ కూర్చోరాదని, దేశ భద్రత ఆర్థిక విషయాలు వంటి ముఖ్య సమస్యలపై తమ దృష్టిని కేంద్రీకరించాలని ఆయన అన్నారు.

దేశ భాషలను తరోదకాలు ఇచ్చి, ఇంగ్లీషును అధికార భాషగా శాశ్వతంగా రుద్దటమే వారి అసలు ఉద్దేశం. వాస్తవానికి హింసాత్మకాలలో కూడా హిందీని వాడకపోవడమే వారికోరిక" అని ఆయన వివరించారు.

హిందీ వ్యతిరేక ఉద్యమం సందర్భంగా ఇటీవల మద్రాసులో సంభవించిన సంఘటనలు "యావద్దేశానికి లజ్జాకరమే కాక, విచారకరమ"ని కూడా ఆయన అన్నారు.

అధికారభాషగా హిందీతోపాటు ఇంగ్లీషును కొనసాగించే సమిత్తం రాజ్యాంగాన్ని సవరించడం చిక్కులతో కూడిన పని కాబట్టి, అధికార భాషాపాటన్నాన్ని సవరించినా లేక పార్లమెంటు చేత మరొక ప్రత్యేక శాసనం తయారు చేయించినా తమ లక్ష్యం నెరవేరుతుందని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెల్పారు.

భాషాసమస్యపై ఇంకా అంచోళన జరుగకుండా నివారించాలంటే శాసనబద్ధమైన హామీ అవసరమని కూడా ఆయన నేడు ఇక్కడి విలేకరుల గోష్ఠిలో అన్నారు. హిందీభాషేతరులకు స్వర్గీయ నెహ్రూ ఇచ్చిన హామీలను అమలుచేయగలమంటూ ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి చేసిన వాగ్దానాన్ని విశ్వసించడానికి తాము సంసిద్ధంగా ఉన్నామనీ, అయితే ఆయన తరువాతచ్చే ప్రధాన మంత్రులు ఇప్పుడు నిర్ణయించుకోబోయే విధానాన్ని అనుసరించేందుకు ఈ సమస్యపై జాతీయ ప్రాతిపదికపై నిర్ణయం జరగాలనీ శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ఈ క్లిష్టపరిస్థితిలో పోలీసు అధికారులు అదర్శప్రాయంగా వ్యవహరించారని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రశంసించారు. శాంతిభద్రతలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంమీద కలదన్న విషయం ప్రతివ్యక్తీ గుర్తించటం అవసరమన్నారు.

దేశంలోని ఇతరభాషలకంటే హిందీవ్యాప్తి కోసం ప్రభుత్వం హెచ్చుధనం ఎందుకు ఖర్చుచేస్తోందని ప్రశ్నించగా, హిందీకోసం హెచ్చుధనం ఖర్చుచేసే సమస్యే ఉత్పన్నం కాదనీ, ప్రణాళికబద్ధమైన ఆర్థిక వ్యవస్థలో, ఉన్న సాధన సంపత్తిని యావత్తు సమీకరించుకుని వివిధ అవసరాలకు కేటాయించటం జరుగుతుందనీ, శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. ధనాభావంవల్ల తమిళభాషాభివృద్ధికి అంతరాయం కలుగదని తాము భావిస్తున్నామని కూడా ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ, దేశంలోఉన్న 14 భాషలను అధికారభాషలుగా చేస్తే పరిపాలన అసాధ్యమైపోతుందనీ రాజ్యాంగ నిర్మాతలు ఈ విషయాలన్నీ ఆలోచించారనీ మంత్రి తెల్పారు. అయితే దీని అర్థం రాజ్యాంగంలోని అంశాలను అమలు చేయటంలో ఏవైనా చిక్కులువస్తే పునః పరిశీలించరాదని కాదనీ, అధికారభాష విషయమై రాజ్యాంగంలోని నిర్బంధాలను అమలు చేయటంలో చిక్కులు ఎదురైనందువల్లనే స్వర్గీయ ప్రధానమంత్రి హిందీభాషేతర ప్రాంతాలవారికి కొన్ని హామీలు ఇచ్చారని వివరించారు.

పంచి పేరుప్రఖ్యాతులు పున్న మద్రాసు రాష్ట్ర ప్రజలు హింసా చర్యలకు దిగడం దురదృష్టకరమని, తమిళనాడు పవిత్రమైన సంస్కృతి సంప్రదాయాలలో, నాగరికత వెల్లివిరిసిన భూమి అని ఇంతవరకు వాడిస్తున్నామని, కాని, ప్రస్తుత సంఘటనల ద్వారా తమిళులు ఇంకా ఆటవిక దశలోనే వున్నారని నిరూపించారని ఆయన చెప్పారు.

వ్యవహారంలో నూతనసంమ సభ్యులు, అధ్యక్షులు తమను ఈ నెలలోనే కలుసుకోగలరని, శ్రీశైలం, భద్రాచలం, దేవాలయముల పునరుద్ధరణ శాస్త్ర, సంప్రదాయముగా జరిపే విషయంలో ప్రభుత్వం తగుజాగరూకత వహిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

—:o:—

రోడ్డు రవాణా

వి. బి. రాజు హామీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి14: బస్సుల జాతీయకరణను విస్తరించే ముందు వున్న బస్సులను సౌష్ఠవంగా, ప్రయాణీకులకు సౌకర్యంగా నిర్వహించే విషయమై తమ దృష్టిని లగ్నం చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ వల్లూరి బసవరాజు ఆంధ్రపత్రికి ప్రతినిధికి యివాళ చెప్పారు.

శ్రీ రాజు ఇలా అన్నారు:

"కర్నూలు జిల్లా బస్సుల జాతీయకరణ విషయమై ప్రకటించబడిన రూట్ల విషయమై, ఆక్షేపణల స్వీకరణ జరుగుతోంది.

"పూర్వం జాతీయం చేసిన సందర్భంలో ఉభయులు అంగీకరించిన ఏర్పాటు పై హైకోర్టువారు యిచ్చిన తీర్పు ప్రకారం సమ్మతివారం 7 లక్షల రూపాయలు రోజుకు పాతిక రూపాయలు చొప్పున ఇవ్వవలసి ఉన్నది. ఇదివరకు డిపాజిట్ చేసిదాదాపు లక్షన్నర రూపాయలు మించి వున్నా సొమ్ము ఇచ్చే విషయమై చర్యలు తీసుకోబడతాయి. ఇది శాంతియుతంగా, సామరస్యంగా పరిష్కారమవుతుంది.

"ముందు డిపోనుంచి బస్సులు వేళకు బయలుదేరదీసే విషయంలో వీలయిన అన్ని చర్యలు తీసుకొంటున్నాము. మాకుఉన్న 2100 బస్సులలో 500 పనికిరానివి. 65-66 మార్కికి పాతవి తీసి కొత్త బస్సులు వెయ్యవలసి ఉన్నది.

"పిడి భాగాలు లేక మూలపడి ఉన్న బస్సులు దాదాపు వంద ఉంటాయి. వాటి పిడి భాగాలు చూడాలి. ప్రతి బస్సూ మామూలుగానడిచేవి టికెండక్టరుఉండేటట్టు చూడాలి. రాత్రి పూట నడిచే బస్సులకు ప్రస్తుతం కండక్టర్లు లేరు. ఇందువల్ల ఒక సీటు ప్రయాణీకులకుమిగులుతుందన్న ఉద్దేశ్యము. పగలు నడిచే బస్సులకు కూడా కండక్టర్లు లేనిచోట కండక్టర్లను నియమించేటట్టు చేస్తాము.

"ఆంధ్ర నగరాలలో బస్సుల స్థితి రెండు మూడు నెలలో మెరుగు చేసే విషయమై చర్య తీసుకొంటున్నాము.

రాజ్యాంగ సవరణకు జనసంఘ ప్రతిఘటన

కార్యదర్శి ఉపాధ్యాయ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:

"ఇంగ్లీషు భాషా వాడులను ఉపేక్షించ జేసేందుకు" రాజ్యాంగాన్ని సవరించడానికి ఎలాంటి ప్రయత్నం జరిగినా, దానిని భారతీయ జనసంఘం ప్రతిఘటించగలదని, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నేడు ఇక్కడి చెప్పారు.

అధికారికంగా ఇంగ్లీషు వినియోగానికి సంబంధించిన "లజ్జాకరమైన పరిస్థితి" ఇంకా మారలేదనీ, కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అధికార భాషా విధానాన్ని హిందు పరుస్తూ తయారైన అధికార భాషల రట్టు, హిందీ తెలిసిన ప్రజలు హిందీనే వాడుకొనడాన్ని శైథిల్యం పరిమితం చేస్తోందనీ కూడా ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "వాస్తవానికి పరిస్థితి మరొక విధంగా ఉండవలసింది. యదార్థ పరిస్థితి కిటికీలుగల ఇంగ్లీషు భాషా వాడులు గోల చేయటం ఏదో పాపిత చెప్పినట్లు ఉంది" అని ఆయన అన్నారు.

ప్రభుత్వ అధికార భాషావిధానంపట్ల హిందీ భాషేతరులు వ్యక్తం చేస్తున్న సందేహాలు, భయాలు నిరాధారమైనవని శ్రీ ఉపాధ్యాయ తెల్పారు.

"ప్రభుత్వ శాఖలతో లిటిగేషన్ విషయమై ప్రధానమంత్రి పదే పదే హామీలు ఇచ్చి ఉన్నారు. అందుకు పట్టుబడ్డమైన ఏర్పాటు కూడా ఉన్నది. అయినప్పటికీ పూర్వ జనితమైన భయాలను తొలగించేందుకు ఇంకా ఏవైనా చర్యలు అవసరమైతే వాటిని తీసుకోవచ్చు. అయితే ఇంగ్లీషు భాషావాడులు, అజ్ఞానులను, ప్రత్యేకించి యువకులను బుద్ధిపూర్వకంగా రెచ్చగొట్టి, అపమార్గం పట్టిస్తున్నారు. ఇంగ్లీషు విషయంలో వారి ప్రవర్తన అత్యంత పురోగంగాన్నది" అని ఆయన చెప్పారు.

స్వర్గీయ నెహ్రూ ఇచ్చిన హామీలను సంబంధించినంత వరకూ, అధికార భాషల చట్టం ద్వారా వాటికి శాసన రూపం ఇవ్వటం జరిగిందని శ్రీ ఉపాధ్యాయ అన్నారు. "అందువల్ల రాజ్యాంగాన్ని సవరించవలసిన పని లేదు. రాజ్యాంగాన్ని సవరించాలని అంటున్నవారి నిజమైన ఉద్దేశ్యం హిందీ భాషేతరుల పూర్వజనితమైన సందేహాలను వివారించటం కాదు.

భారత్‌కు 70 వేల టన్నుల గోధుమలు: ఫ్రాన్స్ సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: భారతదేశానికి 70,000 టన్నుల గోధుమను వెంటనే సరఫరా చేయటానికి ఫ్రెంచి ప్రభుత్వం అంగీకరించింది. ఫ్రెంచి ప్రధాని శ్రీ పాంపిడోలో భారత ప్రధాని చర్చలు జరిపినపుడు శ్రీ శాస్త్రి గోధుమను సరఫరా చేయవలసిందిగా కోరారు.

ప్రస్తుతం అమెరికా దేవులలో సమ్మె జరుగుతున్న కారణంగా అమెరికానుంచి అనుకొన్న రీతిగా గోధుమ దిగుమతి కావటం లేదు 70,000 టన్నుల గోధుమను వెంటనే ఓడలలో పంపటానికి ఫ్రెంచి ప్రభుత్వం అంగీకరించింది.

ఈ సహాయాన్ని భారత ప్రభుత్వం ధాన్య రూపంలో తీర్చటంగానీ, అప్పుగా భావించటంగానీ జరుగుతుంది.



విద్యార్థుల పిలుపు వ్యతిరేక ఉద్యమం సందర్భమున నుమారు 40-50 మంది మెడికల్ కాలేజి విద్యార్థినులు ఎరి హాస్టలు అవరణలో నిరాహారదీక్ష పూనారు, వీరు నిరాహారదీక్ష చేసినవారిలో కొందరు.

మంత్రి పరుగుడూ— మొండి వాడు

కోయంబత్తూరు, ఫిబ్రవరి 14 : విశ్వ ప్రయత్నం చేసి వేళకు చేరినా, తాను ఆశించిన ఫలితం పొందని ఒక విదేశీ టెలివిజన్ ఫొటోగ్రాఫర్ గాథ తెలియవచ్చింది.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం పర్యటనను టెలివిజన్‌లో చిత్రించే ఉద్దేశ్యంతో జర్మన్ టెలివిజన్ సంస్థకు చెందిన ఫొటోగ్రాఫరు ఢిల్లీనుండి విమానంలో హుటాహుటిని మద్రాసు బయలుదేరాడు. అతడు చేరేసరికి శ్రీ సుబ్రహ్మణ్యం కోయంబత్తూరు బయలుదేరి వెళ్ళారని తెలిసింది. వెంటనే ఒక టాక్సీని తీసుకుని వాయువేగంతో రాత్రి అంతా ప్రయాణంచేసి మంత్రిగారు విమానాశ్రయంలో దిగకముందే అక్కడికి అతడు చేరాడు.

ఆయన విమానాశ్రయంలో విమానం దిగటం మొదలయినవి అతడు చిత్రీకరించాడు. అయితే ఒక సందేశం యివ్వవలసిందిగా అతడు కోరగా శ్రీ సుబ్రహ్మణ్యం నిరాకరించారు. ఆ వెంటనే పత్రికావిలేఖరుల సమావేశంలో ఆయన ప్రసంగించటం చిత్రీకరించటానికి తన సామాను సిద్ధంచేస్తుండటం గమనించి శ్రీ సుబ్రహ్మణ్యం "అదంతా తీసివేయండి" అని అన్నారు.

అయినప్పటికీ నిరాశచెందక యింకొక మారు ప్రయత్నం చేయటానికి శ్రీ సుబ్రహ్మణ్యం వెనకాలే ఆ ఫొటోగ్రాఫర్ పొల్లాచీకి బయలుదేరాడు!

నెహ్రూ హామీలకు ప్రత్యేక శాసన రూపం

కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం సూచన : రాజ్యాంగం మార్పు అవసరం లేదని వివరణ

కోయంబత్తూరు, ఫిబ్రవరి 14 :

అధికార భాషగా హిందీతోపాటు ఇంగ్లీషును కొనసాగించే సమిత్తం రాజ్యాంగాన్ని సవరించడం చిక్కులతో కూడిన పని కాబట్టి, అధికార భాషాపాటన్నాన్ని సవరించినా లేక పార్లమెంటు చేత మరొక ప్రత్యేక శాసనం తయారు చేయించినా తమ లక్ష్యం నెరవేరుతుందని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెల్పారు.

భాషాసమస్యపై ఇంకా అంచోళన జరుగకుండా నివారించాలంటే శాసనబద్ధమైన హామీ అవసరమని కూడా ఆయన నేడు ఇక్కడి విలేకరుల గోష్ఠిలో అన్నారు. హిందీభాషేతరులకు స్వర్గీయ నెహ్రూ ఇచ్చిన హామీలను అమలుచేయగలమంటూ ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి చేసిన వాగ్దానాన్ని విశ్వసించడానికి తాము సంసిద్ధంగా ఉన్నామనీ, అయితే ఆయన తరువాతచ్చే ప్రధాన మంత్రులు ఇప్పుడు నిర్ణయించుకోబోయే విధానాన్ని అనుసరించేందుకు ఈ సమస్యపై జాతీయ ప్రాతిపదికపై నిర్ణయం జరగాలనీ శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ఈ క్లిష్టపరిస్థితిలో పోలీసు అధికారులు అదర్శప్రాయంగా వ్యవహరించారని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రశంసించారు. శాంతిభద్రతలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంమీద కలదన్న విషయం ప్రతివ్యక్తీ గుర్తించటం అవసరమన్నారు.

దేశంలోని ఇతరభాషలకంటే హిందీవ్యాప్తి కోసం ప్రభుత్వం హెచ్చుధనం ఎందుకు ఖర్చుచేస్తోందని ప్రశ్నించగా, హిందీకోసం హెచ్చుధనం ఖర్చుచేసే సమస్యే ఉత్పన్నం కాదనీ, ప్రణాళికబద్ధమైన ఆర్థిక వ్యవస్థలో, ఉన్న సాధన సంపత్తిని యావత్తు సమీకరించుకుని వివిధ అవసరాలకు కేటాయించటం జరుగుతుందనీ, శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. ధనాభావంవల్ల తమిళభాషాభివృద్ధికి అంతరాయం కలుగదని తాము భావిస్తున్నామని కూడా ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ, దేశంలోఉన్న 14 భాషలను అధికారభాషలుగా చేస్తే పరిపాలన అసాధ్యమైపోతుందనీ రాజ్యాంగ నిర్మాతలు ఈ విషయాలన్నీ ఆలోచించారనీ మంత్రి తెల్పారు. అయితే దీని అర్థం రాజ్యాంగంలోని అంశాలను అమలు చేయటంలో ఏవైనా చిక్కులువస్తే పునః పరిశీలించరాదని కాదనీ, అధికారభాష విషయమై రాజ్యాంగంలోని నిర్బంధాలను అమలు చేయటంలో చిక్కులు ఎదురైనందువల్లనే స్వర్గీయ ప్రధానమంత్రి హిందీభాషేతర ప్రాంతాలవారికి కొన్ని హామీలు ఇచ్చారనీ వివరించారు.

పంచి పేరుప్రఖ్యాతులు పున్న మద్రాసు రాష్ట్ర ప్రజలు హింసా చర్యలకు దిగడం దురదృష్టకరమని, తమిళనాడు పవిత్రమైన సంస్కృతి సంప్రదాయాలలో, నాగరికత వెల్లివిరిసిన భూమి అని ఇంతవరకు వాడిస్తున్నామని, కాని, ప్రస్తుత సంఘటనల ద్వారా తమిళులు ఇంకా ఆటవిక దశలోనే వున్నారని నిరూపించారని ఆయన చెప్పారు.

"చైనాతో ఎలాంటి సైనిక సంబంధం లేదు"

—ఇండోనీసియా విదేశాంగమంత్రి ప్రకటన

టోక్యో, ఫిబ్రవరి 14:

మలేసియాను విడదీయటానికి కాని, లేదా దానిని కిలవడానికి గాని, తమ దేశానికీ, కమ్యూనిస్టు చైనాకు మధ్య రహస్యంగా కాని, లేదా బహిరంగంగా కాని ఎలాంటి ఒప్పందం లేదని, ఇండోనీసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో నేడిక్కడ చెప్పారు.

చైనాతో ఎలాంటి సైనికపుటొప్పందం మీద ఇండోనీసియా ఎమీ సంభాషణ జరపడం కాని, సంప్రదింపులు చేయడంకాని చేయ లేదని, ఆయన కిటికీ కు వెళ్లే ముందు ఒక పత్రికలవారి సమావేశంలో చెప్పారు.

ఇండోనీసియాపై దాడి జరిగితే చైనా కాయకల్పులు ఇండోనీసియా కు సాయపడ్తుందని చైనా ప్రధాని చౌ ఎన్-లై చేసిన ప్రకటన అయిన వ్యయంగానే చేశారని అంతేగాని ఇండోనీసియా అయినను సహాయం అడగలేదని అయిన చెల్లడించారు.

తన సరిహద్దులలో బ్రిటిష్ సైన్యాలు అవలీలవేవు ఎంతగట్టిగా వున్నాయో తమ సైన్యాలు కూడా అలా ఉన్నాయని మలేసియా వివాదం పై శాంతియుత పరిష్కారానికే ప్రయత్నాలు చేసినప్పటికీ, తమ దేశం మలేసియానుండి తమ గెరిల్లా దళాలను ఉపసంహరించుకోదని డాక్టర్ సుబాండ్రియో చెప్పారు.

వియత్నాం విషయాన్ని ప్రస్తావించి ఆయన వెలువరి రాజ్యాలు వియత్నాం నుండి వెళ్ళిపోయి, ఆసియావారు తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలని కోరారు.

ఆల్జీర్స్‌లో జరుగనున్న ఆఫ్రోఏసియా సమావేశంలో మలేసియా ఉప్పాలు పాల్గొనడాన్ని గురించి ప్రశ్నించగా, ఆఫ్రోఏసియా విదేశాంగ మంత్రులు ఈ విషయాలను చర్చిస్తారని మాత్రమే జవాబిచ్చారు. ఇంతకుముందు, ఈ సమావేశానికి ఇండోనీసియా తన వ్యతిరేకతను చూపింది.

డాక్టర్ సుబాంద్రియో రష్యా, మలేసియాలు సమావేశంలో పాల్గొనే విషయం, వియత్నాంల గురించి ఇక్కడి పరిశీలకులు ఆశ్చర్యపోయారు.

ఆసియా రాజధానులకు ఈ విదేశాంగ మంత్రి తరచు చేస్తున్న పర్యటనలవల్ల ఆసియా అంతట గాక, ఒక చైనా అధికార ప్రభావానికే విడిచిపెట్టకూడదన్న విషయం ఇండోనీసియా విదేశాంగ విధానంలో వున్నదని పరిశీలకుల భావిస్తున్నారు.

కమ్యూనిస్టు చైనాతో సత్సంబంధాలను కుదుర్చుకోవాలని అనుకుంటున్న ఇండోనీసియా తాను కమ్యూనిస్టు కాకుండా జాగ్రత్తపడ్తుందని డాక్టర్ సుబాంద్రియో జపాన్ ప్రధాని శ్రీ ఇసాకు సాటోకు చెప్పారని జపాను వర్గాల ద్వారా తెలుస్తోంది.

ఆసియ విధానానికే తమ దేశం కట్టుబడి వుంటుందని ఆయన రాత్రి ఒక జపాన్ విలేకరి చేసిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు.

మలేసియా తగాదాను పరిష్కరించడంలో సహాయం చేయడానికి ఒక ఆఫ్రోఏసియా రాజీ సంఘాన్ని ఏర్పాటు చేయడానికి ఇండోనీసియా సుముఖంగా వున్నదని జపాన్ విదేశాంగ మంత్రి ఇట్సు సాబురోషి ఇకా ద్వారా తెలుస్తోంది. ఇలాంటి రాజీ సంఘాన్ని ఏర్పాటు చేసే విషయాన్ని మొదట ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు గత సంవత్సరం జూన్ నెలలో ఫిలిప్పీన్స్ మలేసియా, ఇండోనీసియా ప్రభుత్వాధినేతల సమావేశంలో ప్రతిపాదించారు.

—:o:—

శాంతికోసం అర్చనలు

మద్రాసు రాష్ట్రంలో శాంతి, భద్రతలు నెలకొనడంకోసం తమిళనాడులోని అన్ని దేవాలయాలలోను రేపు ప్రత్యేకంగా అర్చనలు వుంటాయి.

ఏప్రిల్ 1 తేదీ నుంచి ఆంధ్రకు రైల్వే మండలం

ముఖ్యమంత్రి ప్రకటన : రాష్ట్రంలో ఆహార పరిస్థితి తృప్తికరమని వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 14

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వే మండలం 1965 ఏప్రిల్ మొదటి తేదీ నుంచి ఏర్పడగలదని, ఈ సందర్భంలో సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ తమను ఫిబ్రవరి 28 ఉదయం కలుసుకొని సమాలోచనలు చేస్తారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి యివాళ "ఆంధ్రపత్రిక" ప్రతినిధికి చెప్పారు.

రాష్ట్రంలో ఆహార పరిస్థితి తృప్తికరంగానే వున్నదని, పప్పుల ధరలు తగ్గుముఖం పట్టినవని, ధాన్య, పప్పు ధాన్యాల వంటలు తృప్తికరంగానే వున్నవని, రాష్ట్రంలో ఆహార ధాన్యాల సరఫరా అన్నిప్రాంతాలకు తృప్తికరంగా వుండేటు ప్రభుత్వం చర్యతీసుకొన్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

పంజాబ్‌నుంచి రావలసిన పప్పుధాన్యాలు ఇంకా కొన్ని రావలసివున్న వన్నారు.

రాష్ట్రంలో విద్యావికాసానికి ఈ సంవత్సరం పూర్వపు సంవత్సరంకన్నా హెచ్చుకేటాయింపు జరిగే అవకాశాలు వున్నవని, నాగార్జున సాగర్‌లో ఇంజనీరింగ్ కళాశాల 1967 జూన్‌కి నిర్మదగలదని భావిస్తున్నామని ఆయన తెలిపారు.

నాగార్జునసాగర్‌కింద ఆయకట్టు తొందరగా అభివృద్ధిగావడానికి రైతులు ప్రభుత్వముచేసే సౌకర్యాలు పొందే సందర్భంలో వారిని కలుసుకొని సమాలోచనలు చేయడానికి మార్చి మొదటివారంలో తాము ఆ ప్రాంతమును దర్శించనున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్రకేసరి ప్రకాశంపంతులు విగ్రహ ప్రతిష్టపన రాజధానినగరంలో జరపడానికి కొందరు పెద్దలను మార్చి మొదటివారంలో తాము ఆహ్వానించనున్నామని, ఈ విషయంలో తాము చర్యతీసుకోగలమని, ఆంధ్రకేసరి విగ్రహ విష్కరణ సందర్భంలో తాము రాజమహేంద్రవరంలోనే చెప్పివున్నామని ముఖ్యమంత్రి తెలియజేశారు.

భద్రాచలం దేవాలయం పునరుద్ధరణ

"చైనాతో ఎలాంటి సైనిక సంబంధం లేదు"

—ఇండోనీసియా విదేశాంగమంత్రి ప్రకటన

టోక్యో, ఫిబ్రవరి 14:

మలేసియాను విడదీయటానికి కాని, లేదా దానిని కిలవడానికి గాని, తమ దేశానికీ, కమ్యూనిస్టు చైనాకు మధ్య రహస్యంగా కాని, లేదా బహిరంగంగా కాని ఎలాంటి ఒప్పందం లేదని, ఇండోనీసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో నేడిక్కడ చెప్పారు.

చైనాతో ఎలాంటి సైనికపుటొప్పందం మీద ఇండోనీసియా ఎమీ సంభాషణ జరపడం కాని, సంప్రదింపులు చేయడంకాని చేయ లేదని, ఆయన కిటికీ కు వెళ్లే ముందు ఒక పత్రికలవారి సమావేశంలో చెప్పారు.

ఇండోనీసియాపై దాడి జరిగితే చైనా కాయకల్పులు ఇండోనీసియా కు సాయపడ్తుందని చైనా ప్రధాని చౌ ఎన్-లై చేసిన ప్రకటన అయిన వ్యయంగానే చేశారని అంతేగాని ఇండోనీసియా అయినను సహాయం అడగలేదని అయిన చెల్లడించారు.

తన సరిహద్దులలో బ్రిటిష్ సైన్యాలు అవలీలవేవు ఎంతగట్టిగా వున్నాయో తమ సైన్యాలు కూడా అలా ఉన్నాయని మలేసియా వివాదం పై శాంతియుత పరిష్కారానికే ప్రయత్నాలు చేసినప్పటికీ, తమ దేశం మలేసియానుండి తమ గెరిల్లా దళాలను ఉపసంహరించుకోదని డాక్టర్ సుబాండ్రియో చెప్పారు.

వియత్నాం విషయాన్ని ప్రస్తావించి ఆయన వెలువరి రాజ్యాలు వియత్నాం నుండి వెళ్ళిపోయి, ఆసియావారు తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలని కోరారు.

ఆల్జీర్స్‌లో జరుగనున్న ఆఫ్రోఏసియా సమావేశంలో మలేసియా ఉప్పాలు పాల్గొనడాన్ని గురించి ప్రశ్నించగా, ఆఫ్రోఏసియా విదేశాంగ మంత్రులు ఈ విషయాలను చర్చిస్తారని మాత్రమే జవాబిచ్చారు. ఇంతకుముందు, ఈ సమావేశానికి ఇండోనీసియా తన వ్యతిరేకతను చూపింది.

డాక్టర్ సుబాంద్రియో రష్యా, మలేసియాలు సమావేశంలో పాల్గొనే విషయం, వియత్నాంల గురించి ఇక్కడి పరిశీలకులు ఆశ్చర్యపోయారు.

ఆసియా రాజధానులకు ఈ విదేశాంగ మంత్రి తరచు చేస్తున్న పర్యటనలవల్ల ఆసియా అంతట గాక, ఒక చైనా అధికార ప్రభావానికే విడిచిపెట్టకూడదన్న విషయం ఇండోనీసియా విదేశాంగ విధానంలో వున్నదని పరిశీలకుల భావిస్

అమ్మకము

తెనాలి, నారాయణపేట, కొమరాజు రామయ్య ప్రెస్ పక్కన, నా గారేజ్ కలదు. కామేశ్వర మఠానికి చెందిన 500 చదరపు అడుగుల ముఖద్వారపు గోడల, అందులోనున్న పెంకుటిల్లు అమ్మబడును. వివరములకు: కొలూరు పిచ్చయ్య, తిన్నెలపాలెం, 3 వ శైనను, బాడిపేట, గుంటూరు 2.

ఏజంట్లు కావలయును

మా శాల్వలు, షర్టింగులు అమ్ముటకు ఏజెంట్లు కావలెను. మంచి కమిషన్ యివ్వబడును. బహుమతులు అదనం. శాంపిల్సు ఉచితం.

Jindals (D. 14) Ludhiana.

ఇల్లు అమ్మకం

పేరమ్మ అగ్రహారములోని వి. పప్పుగారి ఇల్లు అమ్మబడును. కొనగోరువారు ఈ క్రింది చిరునామాలో ఉత్తరప్రత్యుత్తరములు జరుపవచ్చును.

V. Pappu
78, Shahjahan Road,
New Delhi- 11

హిందుపూర్ మునిసిపల్ టెండరు నోటీసు

ఈ క్రింద తెలుపబడిన కొన్ని మునిసిపల్ పనులు చేయుటకు సీలుచేయబడిన టెండరులు కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్, హిందుపూరు మునిసిపాలిటీవారిచేగాని, వారిచే నియమించబడినవారిచేగాని 22—2—65 తేదీ సాయంత్రము 4 గం॥ లకు తీసుకొనబడును. మరియు అదే దినము ఆ సమయములో పాజిషైన టెండరుదార్ల సమక్షమున సాయంత్రము 4—30 గం॥ లకు టెండరులు తెరువబడును. టెండరు డాకుమెంట్లు మరియు స్పెసిఫికేషనులు 10-2-65 తేదీ నుండి 20-2-65 తేదీ సాయంత్రము 4 గంటలవరకు పని తేదీలు ఏ దినమున దైనను ఈ మునిసిపాలిటీయొక్క మునిసిపల్ ఇంజనీరువారినుండి పెట్టు ఖరీదు రూ. 2—చెల్లించి పొందవచ్చును.

నమూనా

1. జి. ఐ. పైపులుమరియు విలువ స్పెషల్స్ సప్లయి చేయుట. రు. 3,000
2. మెయిన్ రోడ్డు, భవనములు మొదలగువాటికి సంబంధించిన పనులు చేయుట. రు. 11,000
3. "సిడిల్ నెహ్రూ" శిలా విగ్రహములు నెం. 3

(సం) కె. రామనాథం,
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు

ప్యాపిలి, 10-2-65 } వి. జయరామారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

అఖిల భారతీయ వేదపాఠశాల
ఓస్లో విశ్వవిద్యాలయము, నార్వే
ఉపకార వేతనములు

వేదానుష్ఠానము మరియు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో చదవడానికి రెండు నుండి మూడు ఉపకార వేతనముల కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. ఉపకార వేతనములు ఆరువారాల కాలపరిమితి గలవి మరియు జరుగబోవు మాత్రమే నమస్కారార్హులు. అభ్యర్థులు కనీసము ద్వితీయ శ్రేణి మాస్టర్స్ డిగ్రీ మరియు విదేశీ టీచింగ్ ప్రాక్టికల్ అనుభవము పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో కలిగి ఉండి 35 సిల్ల కన్నా తక్కువ వయస్సువారై ఉండవలెను.

దరఖాస్తు ఫారాలకొరకు ఇతర వివరాలకొరకు స్వంత చిరునామగల 23 సెం. మీ. X 10 సెం. మీ. కవరు జతపరచి Section Sch. 1, Ministry of Education (Room No. 21, 1 Block, near North Block) New Delhi కి రాయండి.

పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారములు స్వీకరించుటకు ఆఖరు తేది: మార్చి 10, 1965.

DA - 64-628

మరణము

ఆప్తుడయిన, స్నేహపాత్రుడు, రాజమండ్రి నివాసి రైస్ మిల్లర్స్ అండ్ ఎక్స్‌పోర్టర్సు ఎసోసియేషను కార్యదర్శులు, శ్రీ పేరూరు అప్పారావు గారు ఈ నెల 3 తేదీన, తమ కుటుంబ సభ్యులను, అనేకమంది బంధువులను, మిత్రులను విహారంలో ముంచి స్వర్గస్థులైనారు. వారి సద్గుణ విశేషాంతిని ప్రకటించుచూ, వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మా తోడ్పాటు తెలియజేస్తున్నాము.

కొడవటి అప్పారావు
(అధ్యక్షులు)
(రెల్ల సన్నాసిరావు (కార్యదర్శి)
మరియు ఆంధ్ర లోడర్సు.

శ్రీ పేరూరు అప్పారావు

శివరాత్రికి శ్రీశైలమహాక్షేత్రాన్ని దర్శించండి!

అంగరంగ వైభవంగా మహాశివరాత్రి పర్వదినమున కళ్యాణోత్సవాన్ని కన్నులారా తిలకించి జన్మ ధన్యం చేసుకోండి!

సకల శుభాకాంక్షలతో కోరినవారు శివరాత్రి మహోత్సవ కమిటీ, శ్రీశైలం.

శ్రీశైలం దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షుడు.

* * క్రీడారంగం * *

పిలడల్ఫియా టెన్నిస్ పోటీలు

సెమీ ఫైనల్స్‌లో రామనాథన్‌కృష్ణన్

ఫిలడల్ఫియా, ఫిబ్రవరి 14 : టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో భారతీయ ఆటగాడు రామనాథన్‌కృష్ణన్ నిన్న సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాడు.

సెమీఫైనల్స్‌లో కృష్ణన్‌కు, ఫ్యూర్టోరికాకు చెందిన చార్లెస్‌పాపెరెల్‌కు పోటీ ఉంటుంది. క్వార్టర్స్ ఫైనల్సులో కృష్ణన్ స్పానిష్ డేవిస్‌కప్ ఆటగాడయిన జోస్‌లూయిస్‌అరిల్లాను 4—6, 6—4, 6—3 సెట్లతో వోడించాడు.

ఐసాక్ కప్ హాకీ

మదురై, ఫిబ్రవరి 14 : ఇసాక్ కప్ హాకీ పోటీలో దక్షిణ రైల్వే(మద్రాస్) జట్టు నిన్న స్టేట్‌బ్యాంక్ (మద్రాస్) జట్టును 2—1 గోలులో వోడించి ఫైనల్స్‌కు చేరుకొన్నది.

నేడు దక్షిణ రైల్వే బెంగుళూరు హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్స్ జట్ల మధ్య ఫైనల్స్ ఉంటాయి.

నిన్నటి ఆటలో దక్షిణ రైల్వేకు చెందిన జాన్సన్, జేబునాథట్‌లు గోలులను చేశారు. పరాజితులలో డిసోజా ఒక గోలును సాధించాడు.

ప్యాపిలి గ్రామ పంచాయితి

కిర్నూలు జిల్లా

వేలము నోటీసు

1965—66 సం॥నకు ప్యాపిలి పంచాయతికి సంబంధించిన (1) పిక్లీ మార్కెట్టు (2) బస్సుస్టాండు (3) పశువధశాల (4) దినమార్కెట్టు (5) బస్సుస్టాండులో పంచాయితీవారి అంగళ్లు (6) సంతలోజన మార్కెట్టులో పేడ, కసువు వూడ్చుకొనే గుత్తలను 25—2—65 మధ్యాన్నము 2 గంటల నుండి ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని వేలము చేయబడును. మరియు పంచాయితీ వారిచే తయారుచేయబడిన కంపోస్టు ఎరువును 26—2—65 తేదీ మధ్యాన్నము 2 గంటలకునుండి కంపోస్టు గ్రౌండులో వేలము చేయబడును. నిర్ణీత డిపాజిటు మొత్తములు, వేలము షరతులు మరియు మిగత వివరములు ఆఫీసు పనిచేయుకాలములో అడిగి తెలుసుకొనవచ్చును.

వి. జయరామారావు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పశ్చిమ మండలం జట్టుచే 446 పరుగులు

బొంబాయి, ఫిబ్రవరి 14 : పశ్చిమ మండలం, కేంద్రమండలం జట్లమధ్య ఇక్కడ జరుగుతున్న దులీప్ ట్రాఫీ క్రికెట్ ఫైనల్స్‌లో పశ్చిమమండలంజట్టు నిన్న తన తొలి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 446 పరుగులు చేసింది.

స్కోరు : నర్దేశాయ్—2, ఇంజనీర్—142, వడేకర్—35, బోస్లే—100, బోర్డే 91, నడకర్ణి—33 (నాటవుట్), సూర్తి 4, దివాన్‌కర్—3, షా — (నాటవుట్) —4, దేశాయ్‌గుప్తే బ్యాట్ చేస్తున్నారు. అదనపు పరుగులు—32. వికెట్ల పతనం : 1—22 2—134, 3—160, 4—393, 5—409, 6—414, 7—418.

కేంద్రమండలం జట్టులో ఈ క్రింది వారున్నారు : వి. ఎల్. మంజ్రేకర్ (కెప్టెన్), సూర్యప్రకాశ్‌సింగ్, హనుమంతసింగ్, రాజ్ సింగ్, సి. సి. పాదార్, ఎస్. ఎ. దురాని, ఎ., శుక్లా ఎం. సిద్దిక్, జి. ఆర్. సుందరం, సి. జి. జోషి, పి. ఖోట్, భగవాన్‌దాస్.

భారత్‌లో పర్యటించే న్యూజిలెండ్ క్రికెట్ జట్టు

వెల్లింగ్టన్, ఫిబ్రవరి 14 : భారత్, పాకిస్తాన్, ఇంగ్లాండ్‌లలో ఈ ఏడాది పర్యటించనున్న న్యూజిలెండ్ క్రికెట్ జట్టు సభ్యుల పేర్లను నేడిక్కడ ప్రకటించారు.

జె. ఆర్. రెయిడ్ (కెప్టెన్), జి. టి. డౌలింగ్, బి. ఇ. కాంగ్‌డన్, బి. సట్‌క్లిఫ్, సింక్లెయిర్, ఆర్. డబ్ల్యు. మోర్గన్, టి. డబ్ల్యు. జార్విస్, బి. డబ్ల్యు. యూలే వి. టి. పోలార్డ్, జె. టి. వార్డ్, జి. ఇ. విలియన్, ఆర్. సి. మోట్జ్, ఆర్. ఓ. కోలిన్స్, ఎఫ్. జె. కేమెరాన్, బి. ఆర్. టేలర్.

శ్రీ బ్రహ్మానందరెడ్డి పర్యటన రద్దు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 13 : ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి 16వ తేదీ వరకు జరుపవలసిన ఉన్న తన పర్యటన రద్దు చేసుకొని కర్నూలు నుంచి నేడిక్కడకు తిరిగి వచ్చారు.

హిందీ వ్యతిరేక ఆందోళన వల్ల మద్రాస్‌లో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి, ఆంధ్రప్రదేశ్‌లో దాని పరిణామం వల్ల ముఖ్యమంత్రి తన పర్యటన రద్దు చేసుకోడానికి నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

హిందీ వ్యతిరేక ఉద్యమం సందర్భంగా మద్రాస్‌లో జరిగిన దారుణ సంఘటనపట్ల ముఖ్యమంత్రి విచారం వెలిబుచ్చారు.

భాషా సమస్యపై 23, 24 తేదీలలో ఢిల్లీలో జరిగే ముఖ్యమంత్రుల సమావేశానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి హాజరవుతారు. అప్పుడు భాషా సమస్యపై రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను శ్రీ బ్రహ్మానందరెడ్డి విశదపరచ గలరని తెలుసున్నది.

మలావాలో అల్లర్లు

జోంబా మలావి ఫిబ్రవరి 14: జోంబాకు 120 మైళ్ల దూరంలో ఉన్న పోర్ట్ జాన్‌సన్‌లోని పోలీసు తనిఖీకార్యాలయాలపై 200 మంది నిన్న దాడి జరిపి ఒక ఆఫ్రికన్ పోలీసు ఇన్‌స్పెక్టరు భార్యను శిశువును చంపివేశారని ఇక్కడ అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

* * ఆకాశవాణి * *

తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.

మంగళవారం: ఫిబ్రవరి 16

హైదరాబాద్ -ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.30 కార్యక్రమ వివరణ 6.45 భక్తిరంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంకీర్తన 7.30 గానమంజరి 7.45 ఫయాల్ 8.15 విజయవాడ వలె.

మ. 11.45 ఉన్నత పాఠశాలలకు 12.15 సుగంధసంగీత్ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.30 వార్తాగోష్ఠి 1.40 హిం. వా. 2.10 ఉ. వా.

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 ప్రస్తుతాంశం 6.20 బి వలె 7.15 బి వలె 7.45 రేడియో వార్తావాహిని 8.00 మీరు కోరిన పాటలు 8.45 ఈ మానవుపాట 8.50 విరామసంగీతం 9.15 ఉ. వా. 10.00 ఫయాల్ 10.35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -బి

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

ఉ. 6.30 ఎ వలె 8.00 ఎ వలె.
మ. 11.45 ఎ వలె 2.10 వీణ.
సా. 6.00 ఎ వలె 6.20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.45 ఎ వలె 8.30 వీణ 8.45 ఎ వలె 9.15 విజయ: వలె 10.00 వీణ 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.30 ప్రసార విశేషాలు 6.45 భక్తిరంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 చతురంగం 7.30 హాజీఅహ్మద్‌ఖాన్ 8.15 (పాంజలి 8.30 కె. సీతారామయ్య.
మ. 11.30 లలితసంగీతం 11.45 ఉన్నత పాఠశాలలకు 12.15 వార్తలు—వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి. 1.30 గానసుధ 1.40 హిం. వా.
సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 ప్రస్తుతాంశం 6.20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 గ్రామస్థులకార్యక్రమము 7.30 ఫిల్మ్‌సంగీతం 7.45 రేడియో వార్తావాహిని 8.00 కె. సీతారామయ్య 8.30 ఉభయకుశలోపరి 8.45 లలితసంగీతం 9.25 విరామసంగీతం 9.30 విశ్వవిద్యాలయాలకు 10.00 వయొలిన్ 10.35 ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6.45 మంగళగానం 6.55 అరుళ్ వాక్కు 7.15 త. వా. 7.30 శ్రీశైలవర్ణం 7.55 ఈ మానవుపాట 8.00 మధుర గీతం.
మ. 12.30 మాధ్యమిక పాఠశాలలకు 1.00 మాదర్‌నిగడ్చి స్త్రీలకు 1.30 గాన మంజరి 1.40 హిం.వా. 1.50 వాతావరణ సూచన 2.00 త. వా. 2.10 ఉన్నత పాఠశాలలకు 2.40 ప్రసారసమాప్తి.
సా. 5.30 కె. ఆర్. సరస్వతి 6.05 ప్రాంతీయ శీయిదిగళ్ 6.20 గ్రామస్థులకు (తమిళం) 7.15 త. వా. 7.50 చిత్రగానం 8.55 విరామసంగీతం 9.30 ముస్నీత్ర పాథై రూపకం 9.45 మెయిగలిళ్ భారతం 10.00 సంగీతామృతం 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

ఉ. 6.45 ఎ వలె 7.15 సంగీతమంజరి 7.30 ఎ వలె.
మ. 12.00 కార్మికుల కార్యక్రమం 12.30 ఎ వలె 1.00 వి. సోమేశ్వరన్ 1.40 గీతమంజరి 2.00 మధురగీతం 2.10 ఎ వలె.
సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వలె 6.20 వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6.35 కె. ఆర్. సరస్వతి 7.15 వీణ, వేణువు 7.30 నాటిక 10.00 ఎ వలె 10.35 ప్రసార సమాప్తి.

సెకండరీ విద్యకు గుంటూరు జిల్లాలో హెచ్చు వ్యయం

జిల్లా పరిషత్తు బడ్జెట్టు వివరాలు

గుంటూరు, ఫిబ్రవరి 12 : గుంటూరు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, 1965—66 సంవత్సరంలో జిల్లా అన్ని పద్దుల క్రింద 184 లక్షల రూపాయలు ఖర్చు చేస్తామని ప్రకటించారు. 65—66 సంవత్సరం ఆదాయం 234 లక్షల రూపాయల దాకా ఇండగలదన్నారు. 69 లక్షల 97 వేల రూపాయలు సెకండరీవిద్యకు, రహదారుల కోసం 47 లక్షల 26 వేల రూపాయలు ఖర్చు కాగలదని తెలిపారు. 1965—66లో గ్రామీణ నీటి సప్లయి స్కీము క్రింద 10 లక్షల రూపాయలు, జిల్లా పరిషత్ స్వాధీనంలో ఉన్న సెకండరీ పాఠశాలల రిపేర్లకు, నిర్వహణకు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వివరించారు. జిల్లా పరిషత్ అధీనంలో చిన్నచిన్న రోడ్లు 142 వేయటానికి 12 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు.

కార్యదర్శి డి. రామదాసు ప్రతిపాదించిన రూ 50,36,420 ల మిగులు బడ్జెట్ 1964—65 రివైజ్ చేసిన బడ్జెట్టు ఏకగ్రీవంగా ఆమోదింప బడ్డాయి.

పోరంబోకు స్థలాలను జిల్లా పరిషత్ పాఠశాలల ఏర్పాటుకు ఇప్పించటంలో రెవెన్యూ అధికారులు ఎంతో జాగుచేస్తున్నారని శ్రీ ఆర్. నారపరెడ్డి అధ్యక్షుని దృష్టికి తెచ్చారు.

జిల్లా పరిషత్ అధీనంలో ఒక కుటీర పరిశ్రమల వస్తు విక్రయశాల నిర్వహించే ప్రతిపాదన ఆమోదింప బడింది. ఇందుకు 31 వేల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా. లక్ష రూపాయలకు మించిన పనులకు రివైజ్ చేసిన అంచనాలు జిల్లా పరిషత్ గుర్తుకు తేవాలని శ్రీ ఎన్. వెంకటరావు (నం. ఎల్. ఏ) ప్రకటించారు.

ఇక జరగవలసిన రోడ్డు పనుల విషయమై అన్ని వివరాలతో కూడిన రిపోర్టు ఒక నెల రోజులలో సమర్పించ వలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ బి. జి. శాస్త్రి కోరారు. శాసన సభ్యులు శ్రీయుతులు వి. గోపాలకృష్ణయ్య, వి. శ్రీకృష్ణయ్య, ఎ. వెంకటేశ్వరరావు, జి. రామస్వామిరెడ్డిగారులు శ్రీ ఆర్. నారపరెడ్డి చర్చలలో పాల్గొన్నారు.

మంచినీటి పథకాలు

గుంటూరు జిల్లాలో మంచినీటి పథకాలకు 1964—65 సంవత్సరానికి రూ 3,52,000లు మంజూరు చేశారు. గత సంవత్సరం గ్రామ మంచినీటి పథకాలు ఆమోదింప బడిన 17 గ్రామాలలో ఈ డబ్బు ఖర్చు చేస్తారు.

గుంటూరు జిల్లా పరిషత్ ఆర్థిక స్థాయీసంఘ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, జిల్లా కలెక్టరు ఈ విషయం తెలియజేశారు. ప్రతి సంవత్సరం జిల్లా పరిషత్‌కు రు 15 లక్షల రూపాయల ఆదాయం వస్తుంది. అందులో 10 లక్షల రూపాయలు సర్చార్జీల క్రింద, 5 లక్షల రూపాయలు భూమిసెస్ క్రింద జమ అవుతుంది. 9 జిల్లా సమితులకు ప్రత్యేక చిన్నతిటి పనరుల గ్రాంటు క్రింద రు 1,50,000 లు సమావేశంలో మంజూరు చేశారు. మోదకూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తాత్కాలిక పాకలు వెయ్యను రు 17,500 లను అంచనాకు ఆమోదించారు. 1964—65 సంవత్సరంలో గ్రామీణ నీటిసప్లయి పథకాలకు, స్థానిక అభివృద్ధి పనులకు రు 45,000లు పంచి పెట్టడానికి ఆమోదించారు. మద్రాసు కాలువగట్టు నుండి ప్రొలూర్ చిర్రావు మీదుగా నూతక్కికి మెటల్ రోడ్డు వేయటానికి సిఫార్సు చేశారు. ప్రభుత్వ గ్రాంటుతో రు 2 లక్షలు ఇందుకు ఖర్చవుతుంది. 1964-65 సంవత్సరపు రివైజు చేయబడిన బడ్జెట్ 1965—66 బడ్జెట్ ప్రతిపాదనలు ఈ సమావేశంలో ఆమోదింపబడ్డాయి. జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ డి. రామదాసు 1965—66 సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలు వివరిస్తూ, ఈ బడ్జెట్ రు 50,36,420 ల "మిగులు బడ్జెటు" అన్నారు.

—:o:—

కావలిలో విద్యార్థుల సమ్మె

కావలి, ఫిబ్రవరి 14 : హిందీకి వ్యతిరేకంగా ఇటీవల పలుచోట్ల విద్యార్థులు సమ్మె జరిపిన సందర్భంలో జరిగిన పోలీసు కాల్పులకు నిరసనగా కావలి కళాశాల విద్యార్థులు నిన్న సమ్మెచేశారు.

కావలికళాశాల విద్యార్థులు శాంతియుతంగా ఒక ఊరేగింపు జరిపారు. కావలి పట్టణంలో నిన్న పూర్తిగా హర్తాళ్ జరిగింది. దుకాణాలన్నీ మూసివేయబడినాయి. ప్రభుత్వ బస్సులు, లారీలు, ప్రైవేటు కార్లమీద, రైళ్లమీద కళాశాల విద్యార్థులు హిందీకి వ్యతిరేకంగాను, పోలీసు కాల్పులకు నిరసనగాను నినాదాలు వ్రాశారు.

నెహ్రూ హోమాలను అమలుజరపాలని కూడా వీరు నినాదాలు చేశారు. తర్వాత విద్యార్థులు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరును కలుసుకుని మెమొరాండాలను అందజేశారు. (స్వ.వి.)

నెల్లూరులో విద్యార్థుల పికెటింగ్

విద్యాసంస్థల మూసివేత

నెల్లూరు, ఫిబ్రవరి 13: హిందీకి వ్యతిరేకంగా విద్యార్థులు నేడిక్కడ పికెటింగ్ ప్రారంభించడంతో విద్యా సంస్థలను మూసివేశారు. విద్యార్థులు కారులను, రిక్షాలను ఆపి వాటిపై హిందీ వ్యతిరేక నినాదాలను వ్రాస్తున్నారు. హిందీ పుస్తకాలను వారు తగులబెట్టారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటికి పోలీసు కాపలా ఏర్పాటు చేయడం జరిగింది.

హౌరా—మద్రాస్ ఎక్స్‌ప్రెస్ నిన్నటి నుంచి నెల్లూరు రైల్వే స్టేషనులోనే నిలిచిపోయింది. మద్రాసు వెడుతున్న ఇతర రైళ్లు కూడా గూడూరు సూళ్లూరుపేట స్టేషన్లలో ఉన్నాయి. (స్వ. వి.)

తిరుపతిలో విద్యాసంస్థలు

నిరవధికంగా మూసివేత

తిరుపతి, ఫిబ్రవరి 13 : విద్యార్థుల అల్లర్ల ఫలితంగా తిరుపతిలోని అన్ని విద్యా సంస్థలను అంటే పద్మావతి స్త్రీల కళాశాల ప్రాచ్య భాషాకళాశాల, సంగీత, నృత్యకళాశాల, వేంకటేశ్వర హైయర్ సెకండరీ పాఠశాల, మున్నగు వాటిని నిరవధికంగా మూసి వేసినట్లు తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ నరసింగరావు నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

అసలు మొదట రేపు 15వ తేదీ వరకే క్లాసులు జరగకుండా నిలిపివేయడం జరిగింది.

పత్రికా ప్రకటన ద్వారానే తిరిగి కళాశాలలను ఎప్పుడు తెరిచేదీ తెలియజేస్తారు. (స్వ.వి.)

కర్నూలు విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

కర్నూలు, ఫిబ్రవరి 13 : బస్సు డిపో వద్ద బస్సులను ఆపి, వాటిపై రాళ్ళు రువ్విన హిందీ వ్యతిరేకోద్యమ ప్రదర్శకులను చెదరగొట్టే నిమిత్తం పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు. పేరుబెత్తాలతో ప్రదర్శకులను పోలీసులు తరిమివేశారు.

విద్యార్థులు రాళ్ళు రువ్విన ఫలితంగా కొందరు పోలీసులు గాయపడ్డారు.

హిందీ వ్యతిరేక నినాదాలు చేస్తూ ఊరేగింపు జరిపిన విద్యార్థులు మార్గంలో కనిపించిన హిందీ బోర్డులను పీకి పారవేశారు స్థానిక తపాలా ఆఫీసు కార్యాలయం కిటికీల అద్దాలను పగలగొట్టారు.

కర్నూలులోని దుకాణాలను, హోటళ్ళను నిన్న మూసివేశారు.

అనంతపురం

అనంతపురంలో దాదాపు మూడువేల మంది కళాశాల విద్యార్థులు నిన్న రైల్వేస్టేషన్‌లో గుమికూడి ప్లాట్‌ఫారంమీద వున్న ఒక రైలు ముందు బైఠాయించారు. పోలీసులు వారిని వెనుకకు నెట్టివేశారు. దానితో విద్యార్థులు పోలీసులపైన అక్కడే వున్న ఆర్. డి. ఓ పైన రాళ్ళను రువ్వారు.

పోలీసులు ప్రస్తుతం రైల్వేస్టేషన్‌ను కాపాడుతున్నారు.

విద్యార్థులు తరగతులకు గైరు హాజరు కావడంతో నెల్లూరు పట్టణంలోని విద్యా సంస్థలన్నీ నిన్న కూడా మూసివేసే వున్నాయి.

విజయవాడ కొత్త మునిసిపల్ కమీషనర్ శ్రీ బెల్లంకొండ రవీంద్రనాథ్ సోమవారంనుంచి పదవిని స్వీకరిస్తున్నారు

విజయవాడ వార్తలు

పాలిటెక్నిక్ విద్య

పరిశ్రమలకు పనికిరాని పరిస్థితులు

విజయవాడ, ఫిబ్రవరి 13 : "సాంకేతిక విద్యకు, పరిశ్రమకు దగ్గర సంబంధం ఉండాలి. అందుకు నా శాయశక్తులా కృషిచేస్తాను. పారిశ్రామిక నేతల సహకారం, సహాయం అర్థిస్తున్నాను." అని సాంకేతిక విద్యా డైరెక్టరు శ్రీ టి. ఆర్. దాసు ఇక్కడ విజయవాడ పారిశ్రామిక నేతల సభలో ప్రకటించారు.

విజయవాడ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ రోజు మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ సాంకేతిక విద్యలో శిక్షణ పొందినవారు పరిశ్రమలకు ఉపయోగపడాలని, పరిశ్రమల అభివృద్ధికి కావలసిన విద్య సాంకేతిక విద్యాలయాలలో లభించాలని, అందువల్ల సాంకేతిక విద్యాస్థాయి పెంచటానికి, పరిశ్రమలకు ఉపయోగపడటానికి సాంకేతిక విద్యాక్రమం ఏ ఏ కొత్త బోధన విషయాలు ప్రవేశపెట్టాలో సలహాలు ఇవ్వవలసిందిగా కోరారు. ఈ విషయం చర్చించేందుకు మార్చి 5, 6 తేదీలలో హైదరాబాదులోని ఇంజనీయర్ల సమావేశం ఏర్పాటు చేయాలని ప్రకటించారు.

శ్రీయుతులు ఎ. ధర్మరాజు, టి. టి. ప్రకాశరావు, సత్యనారాయణరాజు, రామకృష్ణ, టి. వి. పద్మనాభరావు, ఎ. దుర్గారావు, కె. రామమోహనరావు, బి. అప్పారావు, జి. వి. చలపతిరావు, దామోదరరావు తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు. పాలిటెక్నిక్‌లో విద్యపూర్తిచేసిన వారు పరిశ్రమకుకాని వర్క్‌షాపుకుకాని వచ్చి రావటంలేదని, పనిచేయటంకన్నా పుస్తక జ్ఞానం మీదనే వారికి ఆసక్తి ఎక్కువకావటం అందుకు కారణం అన్నారు. శిక్షణకాలం పూర్తి అయిన తరువాత ప్రత్యేక అభిలాషగల అంశంలో ఒక సంవత్సరకాలం ఉన్నత విద్యా శిక్షణ ఇవ్వటం అవసరమని సూచించారు. కళాశాలలోనే ఒక సంవత్సరంకాలంపెంచి విద్యార్థులను పని చేయించటమా? లేక యితర పరిశ్రమలో ఒక సంవత్సరంపాటు శిక్షణ ఇవ్వటమా? ఒక సంవత్సరంపాటు శిక్షణ ఇవ్వటం విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనాయి.

హిందీకి లయోలా విద్యార్థుల నిరసన

ఆంధ్ర లయోలా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ప్రత్యేకంగా సమావేశమై హిందీని బలవంతంగా అధికార భాషగా అందరిపైనా రుద్దడానికి నిరసిస్తూ తీర్మానించారు. రెవరెండ్ ఫాదర్ గార్డన్ (ప్రిన్సిపల్) ఈ సమావేశాన్ని ప్రారంభించారు. శాంతంగా విద్యార్థులు ఇలా తమ అభిప్రాయాన్ని ప్రకటించడాన్ని అభినందించారు. అధ్యాపకుల తరఫున శ్రీయుతులు వి. వి. కృష్ణారావు, కె. బసవేశ్వరరావు, విద్యార్థుల తరఫున శ్రీ పి. ఫ్రాన్సిస్ చౌదరి, పి. ఎస్. రామకృష్ణ ప్రసంగించారు. నిరసన తీర్మానాన్ని కార్యదర్శి శ్రీ కె. అనిల్‌కుమార్ ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదించారు. భాషా విషయంలో నెహ్రూ వాగ్దానాలకు క్రియా రూప మివ్వాలని కూడా ఈ తీర్మానం కోరింది.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద ఫార్మసీల సంఘం

విజయవాడ, ఫిబ్రవరి 14—విజయవాడ శ్రీ రామమోహన ఆయుర్వేద ఫార్మసీలో కవిరాజ మోహన్‌గారి అధ్యక్షతను ఈ సంఘ సమావేశం జరగింది. యుర్వేదాచార్య శిష్యోత్తమ బ్రహ్మణ్యశాస్త్రి, డా॥ సంబారు హనుమంతరావు, డా॥ మారుతి పూర్ణచంద్రరావు డా॥ఎస్. కృష్ణప్రసాద్, డా॥ కె. భంగెట్టు నిర్మలవర్ధనరావు, డా॥ ఎం. వి. కృష్ణమూర్తి, డా॥ రెంటచింతల కృష్ణమూర్తి గారు హాజరైనారు.

కేంద్ర ప్రభుత్వ ఆయుర్వేద ఫార్మకోపియా కమిటీవారు కొంత మంది ఆయుర్వేద ఫార్మసీల వారికి పంపిన (చిత్తు ఫార్మకోపియా)ను గురించి చర్చించారు. ఆ ఫార్మకోపియాలో ప్రతి అయిటమునకు లేని ముఖ్యముగా వాడుకలో నున్న ఆయుర్వేద ఔషధముల పేర్లను అవి ఏ యే ప్రమాణ గ్రంథములోనివో కూడ తెలియపరచవలసియున్నది. కాని వారు పంపిన దానిలో మన ప్రాంతములోని వాడుకలో నున్న వంట ఖజ్జలీ మున్నగు అచేత ఔషధములు లేనందున సమగ్రముగా పరిశీలించి చేర్చుటకు తగిన ఔషధముల జాబితా యారువేసి కేంద్ర ప్రభుత్వ ఫార్మకోపియా సంఘమునకు పంపుటకు సర్వాధికారములతో డా॥ ఎస్. హనుమంతరావు, కంభంగెట్టు విష్ణువర్ధనరావు గార లతో ఒక సంఘమును ఏర్పాటు చేశారు.

నందా వార్సా ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 : ఆచార్య నోబాభావేను చూడటానికి హోం మంత్రి శ్రీ నందా రేపు వార్సా వెళ్తారని తెలుస్తోంది.

రాష్ట్రవార్తలు

యాత్రాస్థలంగా అంతర్వేది అభివృద్ధి

శ్రీ బ్రహ్మయ్య సూచన

రాజోలు, ఫిబ్రవరి 13—శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఈవెలు మూడవ తేదీన అంతర్వేదిలోని శ్రీ లక్ష్మీ నృశింహస్వామిని సందర్శించి అభిషేకాది అర్చనలు జరిపించారు. వీరి వెంట శాసన సభ్యులు శ్రీ పరకాల శేషావతారం, శాసన మండలి సభ్యులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు, పాలకొల్లు మున్సిపల్ చైర్మన్ శ్రీ పోడి పెట్టి సూర్యారావు, రాజోలు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ మంగిన వేణుగోపాలం ఉన్నారు. దేవస్థానం ధర్మకర్తలు శ్రీయ

నాగభూమిలో పోటీ ప్రభుత్వాలు

సైనిక చర్యల విరమణ ఫలితం : శ్రీ హేమ్ బారువా వివరణ

గౌహతి, ఫిబ్రవరి 13 నాగభూమిలో పరిస్థితి ఉద్రిక్తంగా వున్నదని, ప్రభుత్వం చేసిన పెక్కు దారపాట్లు అందుకు కారణమని నాగభూమిలో పర్యటించిన పార్లమెంటరీ ప్రతినిధి వర్గం నభ్యుడు శ్రీ హేమ్‌బారువా నేడిక్కడ చెప్పారు.

నాగభూమిలో రెండు పోటీ ప్రభుత్వాలు ఉన్నట్లు తాను కనుగొన్నానని, శ్రీ బారువా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీలోవో ప్రభుత్వంగాక తిరుగుబాటుదారుల ప్రభుత్వం ఉన్నట్లు ఆయన తన ప్రకటనలో తెలియజేశారు.

యుద్ధవిరమణ షరతులను అజ్ఞాత వాగులు అదుపుగా తీసుకొంటున్నారని శ్రీ బారువా వివరించారు.

అజ్ఞాత వాగులు ప్రజలనుంచి దౌర్జన్యంగ పన్నులు వసూలు చేస్తున్నారని, శాంతిసంఘం సభ్యులుకూడా ఈ విషయం అంగీకరించారని శ్రీ బారువా చెప్పారు. వారు సైనిక దళాలకి అభ్యర్థులను ఎన్నిక చేసుకున్నారని, శాంతి సంఘం తన తాజా ప్రతిపాదనలో ఈ వాస్తవాన్నికూడా అంగీకరించిందని శ్రీ బారువా వివరించారు.

ఆయుధాలు, మందుగుండుకోసం 17 వందల మంది నాగప్రతిధోహులు పాకిస్తాన్‌కు వెళ్లారని, వారు ఇంకా అక్కడనే ఉన్నారని తిరిగి రావడానికి అవకాశంకోసం విరీక్షిస్తున్నారని శ్రీ బారువా పేర్కొన్నారు.

అజ్ఞాత వాగులు యుద్ధ విరమణ నియమాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తున్నారని, శాంతి సంఘంకూడా వారికి నచ్చజెప్పడంలో విఫలమైందని శ్రీ బారువా తెల్పారు.

—:o:—

వైమానికాధికారుల జీతాల సవరింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 : ఫ్లయిట్ లెఫ్టినెంట్, దళాధిపతులతో సమానంగా తాత్కాలికంగా వేతనం నిర్ణయించబడిన ఉద్యోగుల జీతాల విషయాన్ని కేంద్రప్రభుత్వం నేడు సవరించింది.

ఈ సవరణవల్ల ఆయా స్థాయి ఉద్యోగుల జీతాలు సైనికాధికారులకు ప్రస్తుతం అమలులోవున్న జీతాలకు సమాన మవుతాయని, రక్షణమంత్రిత్వశాఖ జారీచేసిన పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

ఈ కొత్త జీతాల స్కేళ్లు 1964 డిసెంబరు 1 నుండి అమలులోకి వస్తాయి.

తాత్కాలికంగా ఫ్లయిట్ లెఫ్టినెంట్ హోదాలో అధిక జీతాలివ్వబడిన వైమానిక దళంలోని అన్ని శాఖల ఉద్యోగులకూ, సర్వీసు కాలాన్నిబట్టి ఆ రాంకులోని ఉద్యోగికి ఇచ్చే జీతమే వస్తుంది. తాత్కాలికంగా స్క్వాడ్రన్ అధిపతులుగా నియమితులైనవారికి ఏడు సంవత్సరాలవరకు నెలకు 880 చొప్పున ఇస్తారు. ఎనిమిదో ఏడునుంచి స్క్వాడ్రన్ అధిపతుల హోదావారితో సమానంగా జీతం ఇస్తారు.

గ్రౌండ్ డ్యూటీ ఆఫీసర్లకు వైద్య దంత శాఖలవారికి మినహాగా, మిగతావారికి ఎనిమిది సంవత్సరాలు సర్వీసు, పూర్తయినవరకు నెలకూ 810 చొప్పున ఇవ్వబడుతుంది. ఎనిమిదో ఏడాది నెలకు రూ. 880 చొప్పున ఇవ్వబడుతుంది. పదవ సంవత్సరంనించి ఆ శాఖలో స్క్వాడ్రన్ అధిపతికి సమానంగా ఇస్తారు.

—:o:—

బాపూజీ అస్థి నిమజ్జనోత్సవం

అలహాబాద్, ఫిలాఫూర్‌లలో

అలహాబాద్, ఫిబ్రవరి 12: 17 సంవత్సరాల క్రితం త్రివేణి సంగమంలో జరిగిన బాపూజీ అస్థినిమజ్జనం స్మారకంగా యిక్కడ జరుగుతున్న కుంభమేళా ప్రాంతంలో నేడు బాపూజీ అస్థినిమజ్జనోత్సవం జరిగింది.

ఈ రోజు కార్యక్రమంలో భగవద్గీతా పఠనం, నూలు వడకడం ముఖ్యమైనవి. అనేక ప్రజాసీమం సమావేశమై జాతిపితకి తమ శ్రద్ధాంజలి సమర్పించారు.

సట్లెజ్ తీరాన నిమజ్జనోత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: ఇంచుమించు యిక్కడి యిక్కడుకు అంటిన సమాధులన్నీ బట్టి, పట్నాలు తీరాన యిక్కడికి ముప్పయి మైళ్ళ దూరంవున్న ఫిలాఫూర్‌లో బాపూజీ అస్థినిమజ్జన దినోత్సవం జరిగినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్ పార్టీ, సర్వ సేవాసంఘం, ఖాదీ బోర్డులను చెందిన వారివారు, వాయువులు యిక్కడ గాంధీసమాధి వద్ద జరిగిన సామూహిక మాత్ర యజ్ఞంలో పాల్గొన్నారు. అపారంగ సభలో వక్తలు వక్తలు జాతిపితకు తమ శ్రద్ధాంజలి సమర్పించారు.

—:o:—

ఢిల్లీలో నిజలింగప్ప

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 : మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప శ్రీమతి ఇందిరాగాంధీని) అను ప్రధాని శ్రీ శాస్త్రిని కల్సుకున్న వెంటనే వెళ్ళి కల్సుకున్నారు.

తృతీయ ప్రణాళిక చివరిసంవత్సర వ్యయం

11 వందల కోట్లు మించగలదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 : తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఆఖరి సంవత్సరానికి (1965—66) అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కలసి 11 వందల కోట్ల రూపాయలు వ్యయపరచవలసివస్తుందని ప్రణాళికా సంఘం వర్గాలవారి ద్వారా తెలియవచ్చింది.

రాష్ట్రాలకు కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రప్రభుత్వం 630 కోట్ల రూపాయలకుపైగా సమకూర్చి అందజేయగలదని తెలుస్తున్నది.

తృతీయ ప్రణాళికలో రాష్ట్రాల ప్రణాళికలకింద వ్యయం 4020 కోట్లు, కాగా కేంద్రం సమకూరేయం ఉజ్జాయింపుగా 2450 కోట్లవరకు ఉంటుంది. రాష్ట్రాల అవసరాలు 1570 కోట్ల రూపాయలు ఉండగలవని అంచనా.

1964—65తో ముగిసిన తృతీయ ప్రణాళిక వార్షిక సంవత్సరంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రణాళికపై ఉజ్జాయింపుగా 3208 కోట్లు వ్యయపరిచినవి. ఆఖరి సంవత్సరంలో వ్యయంచేసే మొత్తాన్ని పెంచారు. దానిలో వ్యయం 280 కోట్లు పెరుగుతుంది.

తృతీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో అదనంగా 20 కోట్ల రూపాయలు వ్యయం అవుతుంది.

—:o:—

అయూబ్ రష్యా పర్యటన

కరాచీ, ఫిబ్రవరి 13 : పాకిస్థాన్ ప్రభుత్వం ఆహ్వానంపై వచ్చే ఏప్రిల్ నెల 3 నుండి 9వ తేదీ వరకు పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సోవియట్ యూనియన్‌లో పర్యటన జరుపుతారు.



గురుత్వాకర్షణ నూతన సిద్ధాంత ప్రతిపాదకులు, ప్రముఖ భారతీయ గణిత శాస్త్రజ్ఞులు డా॥ జి. వి. నార్లీకర్ లూనా నెం 9 వ న్యూక్లియర్లీలో ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని కలుసుకున్నప్పటి చిత్రం. డా॥ నార్లీకర్ ప్రస్తుతం కేంబ్రిడ్జిలో రీసర్చిస్కాలర్; భారత సాంస్కృతిక సంబంధాల మండలి ఆహ్వానంపై భారత్‌లో పర్యటిస్తున్నారు.

గాజుల బహుమతివల్ల రోషావేశం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 : తిరుపతి విద్యార్థుల కవ్వింపుతో కడప విద్యార్థులు హింది వ్యతిరేక ఆందోళన జరిపిన ఉదంతం తెలియవచ్చింది.

ప్రశాంతంగా ఉండే కడప విద్యార్థులకు తిరుపతి విద్యార్థులు ఒక పార్శిలితో "గాజులు" పంపారని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం ఇక్కడ పత్రికా ప్రతినిధులకు చెప్పారు. గాజులు పంపడంలో ఉద్దేశం పంపిన వారికి, తీసుకొన్న వారికి కూడా సుస్పష్టమే.

ఈ బహుమతి కడప విద్యార్థులను కవ్వించింది. తాము గాజులు తొడుక్కునేవారము కాదని విరూపించడానికి వారు నమ్మి చేశారు.

పూర్వం ఇద్దతిక్కన యుద్ధం మంచి పరిపాటియే వచ్చినప్పుడు ఆయన భార్య, తల్లి ఇద్దతిక్కనకు పసుపు పేడనీళ్లు ఇచ్చిన ఉదంతం దీనివల్ల స్ఫురణకు వస్తున్నది.

ఇండోనీసియా చర్యకు జపాన్ లో అసంతృప్తి

సుబాంద్రియో దౌత్యం ఫలించలేదట

టోక్యో, ఫిబ్రవరి 12—ఇండోనీసియా వైదేశిక శాఖా మంత్రి డాక్టర్ సుబాంద్రియో, జపాన్ ప్రధాన మంత్రి ఇసాకు సాటో, వైదేశిక శాఖా మంత్రి శ్రీ సిసాలతో నే డిక్కడ మొదటి దఫా సంభాషించారు. ఆయన ముందు శ్రీ సీసాతోనూ, ఆ తర్వాత శ్రీ సాటోతోనూ విడివిడిగా మాట్లాడారు.

సంభాషణలు ఫలవంతంకాలేదని అధికార వర్గాలవారన్నారు.

ఒక జపాన్ ప్రభుత్వోద్యోగి చెప్పిన దాని ప్రకారం ప్రధానితో డాక్టర్ సుబాంద్రియో సంభాషణలు "కేవలం దౌత్య మర్యాదగా జరిగా"యని తెలుస్తున్నది.

పెకింగ్‌లో యిటీవల సంతకం చేసిన ప్రకటన గురించి, మలేసియా విషయంలో ఇండోనీసియా అనుసరిస్తున్న సైనిక విధానం గురించి డాక్టర్ సుబాంద్రియో యిచ్చిన వివరణలు జపాన్ నాయకులను సంతృప్తి పరచలేక పోయారని కూడా ఆయన పేర్కొన్నారు. చైనాలో చేసిన ప్రకటన, మలేసియా సమస్యలో అనుసరిస్తున్న సైనిక విధానం "కమ్యూనిస్టు చైనా అగ్నేయాసియాలో కొత్త విషమ పరిస్థితులు తెచ్చిపెట్టడానికి" దోహదకారి అవుతుందని జపాను అభిప్రాయం వచ్చుతున్నట్టుగా వివరించారు.

మలేసియా సమస్య విషయంలో శాంతియుత పరిష్కారానికి జపాన్ ప్రయత్నాన్ని అంగీకరించగలమని, డాక్టర్ సుకర్నో కోరిన విధంగా ఇండోనీసియా సమితిలో చేరే అవకాశంలేదని, డాక్టర్ సుబాంద్రియో తమ సంభాషణల్లో మామూలు పాటుపడారని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

శ్రీ సాటో, ఉపరాజ్యసమితి యెడల, అన్ని రకాల సమస్యలూ శాంతియుత పరిష్కారం యెడల, తమకున్న అచంచల విశ్వాసాన్ని పునరుద్ఘాటించినట్లు తెలుస్తున్నది. కొత్త రీతిన సమస్యలు లెవ్వనెత్తడం విషయంలో ఆయన హెచ్చరించినట్లు కూడా తెలుస్తున్నది.

పెకింగ్‌లో చౌఎన్‌లై పాల్గొన్న నిరసన సభ

పెకింగ్, ఫిబ్రవరి 11 : వియత్నాం రాజధాని విశాఖపట్నం మీద అమెరికా వైమానిక దళాలు జరిపిన బాంబుదాడి నిరసనగా నిన్న ఇక్కడ జరిగిన సభలో చైనా ప్రధాని చౌ ఎన్‌లై ప్రసంగించారు.

తర్వాత శ్రీ చౌ ఎన్‌లై పెకింగ్ విమానాశ్రయానికి వెళ్లి రష్యా ప్రధాని కోసిగిన్‌కు స్వాగతం చెప్పారు.

శ్రీ కోసిగిన్ చైనా అధ్యక్షుడు కోవిమిన్‌లు కలుసుకున్నారు. కోసిగిన్ వియత్నాం పంపిన చౌ ఎన్‌లైతో చర్చలు జరుపుతారని ఇక్కడ పరిశీలకులు చెప్పారు.

నిన్న ఇక్కడ జరిగిన నిరసన సభకు మావో కూడా హాజరైనారు.

అమెరికా దురాక్రమణకు వ్యతిరేక పోరాటంలో వియత్నాం ప్రజలను బలపరచడానికి నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకొనగలమని ఈ సభలో పెకింగ్ మేయర్ పెంగ్‌చిన్ ప్రకటించినప్పుడు సభలో హర్షధ్వానాలతో మావో, చౌ ఎన్‌లై కూడా చేతులు కలిపారు.

భారత పరిశ్రమలకు పాంపిడో ప్రశంస

బెంగుళూర్, ఫిబ్రవరి 13 : బెంగుళూర్ నగరంలో ఒక రోజు గడిపిన అనంతరం ఫ్రెంచి ప్రధాని పాంపిడో నేటి మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో బొంబాయికి వెళ్ళారు.

హిందుస్థాన్ విమానాల కర్మాగారాన్ని, టెలిఫోన్ పరికరాల పరిశ్రమను ఫ్రెంచి ప్రధాని నేటి ఉదయం సందర్శించారు.

తాను ఇక్కడ సందర్శించిన పారిశ్రామిక సంస్థలు అత్యంత ఆధునికంగా ఉన్నాయని, సాంకేతిక పరిస్థితి విషయంలో భారత దేశ అగ్రస్థానాన్ని అవి ప్రతిబింబిస్తున్నాయని శ్రీ పాంపిడో అన్నారు. వనరు సౌందర్యాన్ని, శీతోష్ణస్థితిని ఆయన పరికించారు.

"సోషలిస్టు పడే మనస్తత్వంకంటే సోషలిస్టు విధానం ముఖ్యం"

శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయ స్నాతకోత్సవంలో దేశముఖ్ ప్రసంగం

తిరుపతి, ఫిబ్రవరి 13 :

సమాజంలోని ప్రజ లందరికీ ఆర్థిక, రాజకీయ, సాంఘిక న్యాయం కలుగచేయడానికి తీవ్ర కృషి జరగాలని, ఒకరితో ఒకరు పోటీపడే మనస్తత్వంకంటె సోషలిస్టు విధానానికి మరింత ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నేడిక్కడ అభిభాషించారు.

ఈ పాఠాంతరం శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయ ఎనిమిదవ స్నాతకోత్సవం జరిగింది. ఈ ఉత్సవంలో 1162 మంది ప్రత్యక్షంగానూ, 482 మంది పరోక్షంగానూ తమ తమ పట్టాలు పుచ్చుకున్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిపై ఒక వివేకానికను ఉపాధ్యక్షుడు డాక్టర్ రామన్‌రావు సమర్పిస్తూ, విశ్వవిద్యాలయానికి అంతకు ముందున్న ఉపాధ్యక్షునికి కోపోర్ట్ సమర్పించారు. డాక్టర్ రామారావు తన సమీక్షలో ఆలిండియా సర్వీసు పరీక్షలకు తరగతులను ప్రారంభించడం, సంగీత లోపిమ్మట్రగ్రాడ్యుయేట్ తరగతుల ప్రారంభాన్ని గురించి ప్రస్తావించారు.

చదువుకు ప్రణాళిక కాలంలో, విశ్వవిద్యాలయంలో కెమికల్ ఇంజనీరింగ్, ఆర్కియాలజీ శాఖలను, ఒక రేడియోమెట్రిక్ లేబొరేటరీని, ఏర్పాటుచేసి, ప్రస్తుతం వున్న పోస్టుగ్రాడ్యుయేట్ శాఖల విస్తరణ చేయాలని పథకాలున్నాయని డాక్టర్ రామారావు చెప్పారు. హార్టికల్చర్ కొండల దగ్గర ఉపాధ్యాయుల విశ్రాంతి భవన నిర్మాణం కూడా జరగాలని పథకం వున్నట్టు ఆయన వెల్లడించారు.

స్నాతకోత్సవంలో చాలా బాగా వున్నందుకు యూనివర్శిటీ కళాశాలకు లభించిన రోలింగ్ కప్పును ఆ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి పాపారావు స్వీకరించారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ స్నాతకోపన్యాస మిస్తూ ఇలా అన్నారు :

"గత నాలుగేండ్లలోను విశ్వవిద్యాలయాల్లో వివిధరకాల పత్రికలు వచ్చి, విద్యా ప్రమాణాలపై దెబ్బ తీయడంతప్ప, భౌతికంగా ఎట్టిమార్పులు సంభవించలేదు.

"అయితే పట్టాలు పుచ్చుకొన్న నేటి గ్రాడ్యుయేట్లు, భారతీయ విశ్వవిద్యాలయాల సమస్యలపట్ల ఎక్కువశ్రద్ధ చూపబోరన్నదే నా భాసం. విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యాయంత్రాంగంలో లోటుపాట్లవల్ల డిగ్రీపరీక్షల్లో ఉత్తీర్ణులు కావడం ఎంత శ్రమతో కూడుకున్నదో నారు తెలుసు.

"ఒక వ్యక్తి జీవితంలో ఉన్నతస్థానాన్ని పొందాలంటే అనేక విషయాలను తెలుసుకోవడంవల్ల నిరంతరాసక్తిని ప్రదర్శించడం అవసరం.

"కష్టించి, నిజాయితీతో పనిచేయడం వల్లనే జీవితంలో ఉన్నతస్థాయిని చేరుకొనగలం. దీని అర్థం కష్టించి పనిచేసినంత మాత్రాన ప్రతివారు కేంద్ర ఆర్థికమంత్రి కావచ్చునని కాదు. అయినా ప్రజాస్వామ్యంలో ప్రత్యేకకృషి ఏది అవసరం లేకుండానే కేంద్ర ఆర్థికమంత్రి కావచ్చు.

"ఇప్పుడు మీలో పెక్కుమంది ఏదో ఒక ఉద్యోగంలో ప్రవేశించనున్న సందర్భంలో మీలో ఎవరూ ఉద్యోగావకాశాలకోసం ఎక్కువ కాలం వేచివుండనవసరం లేదని నేను ఆశిస్తున్నాను. గతాన్ని దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తును గురించి శ్రద్ధగా ఆలోచించవలసిన సమయ మిది.

"మీ అవకాశాలను, సామర్థ్యాన్నిబట్టి అభివృద్ధికి తీవ్రంగా కృషిచేయండి.

"పట్టుదల, పోటీ మనస్తత్వం లేని పక్షంలో మీరు జీవితంలో పురోగమించలేరు. సమాజంలోని వ్యక్తులంతా తాము శక్తులా కృషిచేసినవుడుకాని ఏ సమాజం బాగుపడజాలదు.

"జీవితంలో పురోభివృద్ధి సాధించడానికి సమాజ పరిస్థితులను, పరిసరాలను, అందలి శక్తులను సరిగా అర్థం చేసుకొనడం కూడా అవసరం. స్వేచ్ఛా సమాజంలో పోటీ ఎల్లప్పుడూ వుంటుంది. భారతదేశం వంటి వర్ధమాన దేశాలలో ప్రతివారు ప్రత్యేక పద్ధులను గమనించవలసి వున్నది.

"భారతదేశం మానవ గౌరవానికి, భావ స్వాతంత్ర్యానికి భంగం కలిగించకుండా అభివృద్ధి సాధనకు కృషిచేస్తున్న పెద్దసమాజం.

"మన సమాజంలో ఆర్థిక, రాజకీయ, సాంఘిక న్యాయానికి తీవ్రకృషి జరగాలి. వ్యక్తిగతంగా పోటీ మనస్తత్వంకంటె సోషలిస్టు దృక్పథానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి.

"మీలో కొంతమంది ఆదర్శాలకు కట్టుబడేవారున్నారని నేను ఆశిస్తున్నాను. భారతదేశంలో జన్మించినందుకు, తనకంటె తోటివారు ఎక్కువ సంతోషంగా వుండేటట్టు చేయడానికి కృషిచేసే నిమిత్తం వారికి జీవితం విశేషవకాశాలు కలుగజేస్తున్నది. ఉత్తమ కృషికి ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకంటె, భారతదేశంలో ఎక్కువ ప్రతిఫలం లభిస్తుంది.

"మనకు స్వాతంత్ర్యం సిద్ధించి 18 సంవత్సరాలైనది. స్వతంత్ర భారతదేశం ప్రభుతరంవారైన మీకు, బహుశా పరాధీనత ఎంతటి దుస్థితిని కలిగించిందో స్పష్టంగా తెలిసివుండదు.

"స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మనం బాగానే పురోగమించాము. కాని మనం ఎక్కువ అభివృద్ధినే సాధించినప్పటికీ, ఆశించిన స్థాయికి చేరుకొనలేకపోయాము.

"ఎక్కువ ముఖ్యసమస్యలను పరిష్కరించడంలో అసమర్థతవల్ల ప్రపంచపు దృష్టిలో భారతదేశ స్వరూపం వుండవలసినంత ఉన్నత స్థాయిలో లేదు. ఈ విషయాన్ని గురించి తరచు చెప్పుకొనడానికి ఇది సమయం కాదు. సందర్భంకాదు.

"అయితే మీతరంవారు క్రమేణా బాధ్యతలు స్వీకరించవున్నందువల్ల, మీరంతా పరిస్థితిని అవగాహన చేసుకుని, మీ జీవితతత్వం, మార్గాన్ని సక్రమంగా మలచుకొనడం తాలా ముఖ్యం.

"మన రాజకీయ నాయకత్వం, పరిస్థితి అవసరాలనుబట్టి ప్రజాస్వామ్య విధానాన్ని మలచడంలో విఫలమయినందువల్ల, మనం మొక్క అంతాలో విఫలమైనాము.

"కొద్దిరోజులక్రితం కేరళ విశ్వవిద్యాలయంలో స్వర్గీయ జాన్‌మత్తాయ్ స్మృత్యర్థం ఇచ్చిన రెండు ఉపన్యాసాలలో నేను వీటికి సంబంధించిన కొన్ని విషయాలను గురించి ప్రస్తావించాను. మీలో కొంత మందికి ఆ ఉపన్యాసాల సారాంశాన్ని చదివే వుంటారు.

"ఎంతో మంచి పురోభివృద్ధిని సాధించాలని నేను ఆశిస్తున్నాను."

కట్టుదిట్టంగా పంచాయతీ సంస్థల నిర్వహణ

—రాష్ట్ర గవర్నర్ ప్రశంస

తిరుపతి, ఫిబ్రవరి 13 : పంచాయితీ వ్యవస్థ ప్రతిపత్తిని సమర్థంగాను, విధేయంగాను బాగా పరిపుష్టిస్తున్నదని గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్ళై పేర్కొన్నారు.

పార్టమెంటు సభ్యులుగాను, శాసనసభ్యులుగాను ఇరోధిక బాధ్యతలు నిర్వహించడానికి పంచాయితీ వ్యవస్థలో సక్రమమైన, శక్తిగల అధికారులని శ్రీ తానుపిళ్ళై అన్నారు.

శ్రీ తానుపిళ్ళై నిన్న ఉదయం చంద్రగిరి సమితి భవనంలో పంచాయితీ సమితి సభ్యులను, పంచాయితీ అధ్యక్షులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, సమితి పరిశీలనాత్మక దృక్పథం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. "మీరు చేస్తున్నవని, దానివల్ల, ప్రజలు పొందుతున్న ప్రయోజనాలు ముఖ్యమైనవని శ్రీ తానుపిళ్ళై హితవు చెప్పారు.

ప్రతి పాలనికి నిత్య గరపాలని లేకుండా, యిదే దేశం అభ్యున్నతి మార్గాన పురోగమించజాలదని గవర్నరు చెప్పారు.

సమితి అధ్యక్షుడు శ్రీ పట్టాభిరామరెడ్డి సభ్యులను స్వాగతంచెప్పి సమితి సభ్యులను, ఉద్యోగులను పరిచయంచేశారు. ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణస్వామి పంచాయితీ సమితి సభ్యులు పాల్గొన్నారు.

శాసనసభ ఉపఎన్నికలు

కాంగ్రెస్ విజయం తథ్యమని ముఖ్యమంత్రి విశ్వాసం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13: అమలాపురం, ద్రోణాచలం నియోజకవర్గాలనుంచి రాష్ట్ర శాసనసభకు జరిగే ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగలరని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విశ్వాసం వెలిబుచ్చారు.

ఆ రెండు నియోజకవర్గాలలోను అయిదు రోజులపాటు పర్యటించి ముఖ్యమంత్రి రాజధానికి తిరిగివచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్నాతకోత్సవానికి పోజరై, రేపటి నుంచి కడపజిల్లాలో మూడు రోజులు పర్యటించనున్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ పర్యటనను రద్దుచేసుకొని నేటి ఉదయం కర్నూలునుంచి ఇక్కడికి తిరిగివచ్చారు.

తిరుపతి వెళ్లడానికై రేపటిగుంట రైలు కోసం తాను గుంతకల్లు వెళ్లానని, మద్రాస్ రాష్ట్రంలో ఆందోళన దృష్ట్యా రైలును ఎక్కడయినా నిలిపివేసే అవకాశం కలదని తనకు చెప్పారని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. పర్యటన రద్దుచేసుకోడం మంచిదని భావించి హైదరాబాద్ తిరిగివచ్చారు.

అమలాపురం, ద్రోణాచలం ప్రాంతాలలో ముఖ్యమంత్రి అయిదు రోజులు విస్తృత పర్యటనచేసినందున బాగా అలసటచెందారు. ఆయన ఆరోగ్యం కొద్దిగా దెబ్బతిన్నది. ఫిబ్రవరి 22 వ తేదీ వరకూ ఎక్కడకూ వెళ్లనని ముఖ్యమంత్రి చెప్పారు.

—:o:—

కండిగఢ్, ఫిబ్రవరి 13 : విధి నిర్వహణలో అపరిమిత ధైర్యస్థైర్యాలను ప్రదర్శించిన నలుగురు వైమానిక దళాధికారులకు, వైమానిక బల ప్రధాన సేనాని అర్జున్ సింగ్ నేడు పతకాలు ప్రదానం చేశారు.

సుబ్రహ్మణ్యం రాజీనామా

తొందరపాటు చర్య

రాష్ట్రమంత్రివర్గ అధికార ప్రతినిధి వ్యాఖ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 13 : కేంద్ర మంత్రులు శ్రీయుతులు సుబ్రహ్మణ్యం, అంగోజ్‌లు భాషా సమస్యపై రాజీనామాలు సమర్పించడం కొంతవరకు "తొందరపాటుచర్య అని అనవచ్చుని"ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గానికి చెందినవారు భావిస్తున్నారు.

భాషా సమస్యపై శ్రీ నెహ్రూ పార్లమెంటు సమావేశాలలో వారి అభ్యర్థనకు ప్రధాని శ్రీ శాస్త్రి తమ రేడియో ప్రసంగంలో అంగీకరించారని రాష్ట్ర మంత్రివర్గ అధికార ప్రతినిధి వేటి సాయంత్రం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

దానివలన అమలుజరపాలనే విషయాన్ని చర్చల సమయాలచేతనే తెల్పుతుంది, చర్చలు గైకొనవచ్చునని "తాత్కాలిక అనేకాలకు లోనై వ్యవహరించడం వాంఛనీయం కాదని, నిజానికి అట్టి చర్యలు ఆయా వ్యక్తుల ఆశయాలకే విపరీతమని" అధికార ప్రతినిధి వ్యాఖ్యానించారు.

నిరాటంకముగాను ఆకర్షణీయముగాను వ్రాయుటకు

బిల్

పాంటెక్స్ పెన్ సిరాలు

బంకస్ట్రీడుక్ లిమిటెడ్ తయారీదారులు

మద్రాసు-41 కి

12వ మెయిన్ రోడ్, బెంగళూరు-3

స్పెషల్ ఆఫర్

వాటర్ ప్రూఫ్ షాక్ ప్రూఫ్ స్విస్ వాచ్, గ్యారంటీ 5 సంవత్సరములు కైలా 10½

బ్యాయల్టీ గ్రోమ్	రు. 45
బ్యాయల్టీ రోల్డ్‌గోల్డ్	రు. 50
15 బ్యాయల్టీ గ్రోమ్	రు. 55
15 బ్యాయల్టీ రోల్డ్‌గోల్డ్	రు. 60
17 బ్యాయల్టీ గ్రోమ్	రు. 65
17 బ్యాయల్టీ రోల్డ్‌గోల్డ్	రు. 70
21 బ్యాయల్టీ గ్రోమ్	రు. 75
21 బ్యాయల్టీ రోల్డ్‌గోల్డ్	రు. 80
ఆటోమేటిక్ రేడియో వేస్టింగ్ కాలెండర్	
21 బ్యాయల్టీ గ్రోమ్	రు. 80
21 బ్యాయల్టీ రోల్డ్‌గోల్డ్	రు. 85
పాకింగ్, పోస్టేజ్	రు. 2

INDO AMERICAN CO.
BOMBAY-26.

పుష్పము మీఅదృష్టం చెప్పగలదు

మీభవిష్యత్తులో మీమీజరుగబోవునదిన్ని, మీపరిత్తు నవర్యమగురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒకరొప్పు కార్డుపై వ మీకు నచ్చినట్లు ఒక పుష్పంపేరుమాన్పు, మీరు వ్రాయుటేదీ, వేళవివరము అడ్డు, పరిత్తుపై చిరునామాయుమ్ము వెంటనే జ్ఞానివంతుడ్యోతిష శాస్త్రములోని రహస్యములేరుమముమూలంగా మేముగుణించి, మీయుజాతాన్ని వ్రాసిన తేదీలలోయుతు 12మాసములలోను మీయుక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వివ్యసహకారములో మీకు జయములకలుగునో, ఉద్యోగవిషయంలో మంచివెద్దలు, మార్పులు, ఆరోగ్యవిషయం, సరదేశగమనము, స్త్రీ పురుషులు, సంతానం, విధిక్రిష్టమములు, లాటరీ, ఆకస్మిక్ద్రవ్యలాభములుమొదలగునానివిపరించిక్షుణ్ణంగా మాతాతారీగా వ్రాసి రు.1.25కి.పై.ఇతు మాత్రతుకు పిపి.గాంవగలం. (పి.పి.ఛార్జీలు వత్యేగం). దుష్ట గ్రహము లేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము ఏవరమలు మాపూరిపై వ పంపబడును. మేము పంపిన భోగట్టాపై మీకు తృప్తిగాలేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (A.P) P.B.86, Jullundur City.



సరి క్రొత్తగా

ఫ్లష్ మౌంటింగ్ స్టార్టర్

ఫ్లష్ అటన్‌తో నడవటంతో పేరుపొందిన యల్ కె-యల్ కె స్టార్టర్, టైప్ యమ్. యఫ్ 1 స్టార్టర్, ఫ్లష్ మౌంటింగ్ కొరకు లభిస్తున్నది. దీనిపై పలక డైకేస్ట్ అల్యూమినియమ్‌తో ఆకర్షవంతముగా మెరుగుదిద్దబడి దీని మీద అమర్చబడినది. కంట్రోల్ పేనల్స్ మీద, మెషీన్ టూల్స్ మెదలయిన వాటి మీద అమర్చడానికి ఇది చాలా చక్కగా సరిపడుతుంది.

LK

విక్రయదారు దివిజా

లార్సెన్ & టూబ్రో లిమిటెడ్

బొంబాయి పి. ఓ. బాక్స్ 278,

మద్రాస్ పి. ఓ. బేగ్ 5247. • న్యూ ఢిల్లీ పి. ఓ. బాక్స్ 323.

కలకత్తా పి. ఓ. బాక్స్ 519.

బెంగుళూరు, ఎర్నాకులం, అహమదాబాద్, బ్రోచ్, హైదరాబాద్, కోయిల్, పంజిమ్ మరియు పూణేలలో కూడా.

అధికారము పొందిన స్టాకిస్టులు : ఎలైట్ ట్రేడర్స్, 16, బ్రాడ్వే, మద్రాసు-1. న్యూ ఏరా ఇంజనీరింగ్ కంపెనీ 1/11 ఎఅబాలువెట్టి వీధి, పి. పి. బాక్సు నెం. 1983, మద్రాసు-1. యునైటెడ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, సికింద్రాబాద్.

1 వ ఫారంలో చేరడానికి మూడేళ్ల ఎలిమెంటరీ విద్య

కొత్త నిబంధన అమలుకు గుంటూరు జిల్లా ప్రధానోపాధ్యాయుల సభ సూచన

(స్వకీయ విలేఖరి)

తెనాలి, ఫిబ్రవరి 10 : ఒకటవ ఫారంలో విద్యార్థులను చేర్చుకొనడానికి, వారు ఎలిమెంటరీ స్కూలులో మూడేళ్లు 3, 4, 5 తరగతులు చదివారని చూపే ధృవపత్రాలు ఆధారంగా తీసుకోవాలని, ఇందుకు అనువుగా నిబంధనను సవరించి 1965—66 నుంచి దానిని అమలుజరపాలని గుంటూరుజిల్లా సెకండరీస్కూళ్ల హెడ్‌మాస్టర్ల మహాసభ వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలో ఉత్తీర్ణత పాటించే మాత్రాలను 10 నుంచి 11 వ తరగతికి ప్రమోషను చేయడానికి కూడా అనుసరించుకోవాలని విద్యాశాఖ డైరెక్టరుకు ఈ సభవారు సూచించారు.

ఆరవతరగతి పాఠ్యగ్రంథాలమీద శీఘ్ర మైన విమర్శలు ఆ తరగతి బోధకులనుంచి వచ్చాయి. ఇవి ప్రభుత్వం ప్రచురించిన పాఠ్య గ్రంథాలు. అందువల్ల ఈ గ్రంథాల పరిశీలనకుగాను నిపుణులు, ఉపాధ్యాయులతోకూడిన ఒక ఉపసంఘాన్ని నియమించాలని కూడా వీరు ప్రభుత్వాన్ని కోరారు.

తెనాలికి అయిదుమైళ్ల దూరంలోవున్న కొలకలూరులో సెకండరీస్కూలు హెడ్‌మాస్టర్లసభ జరిగింది. ఏలూరు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం (ఎం. ఎల్. సి.) ఉదయం సభకు అధ్యక్షత వహించారు. సాయంకాలం సభకు తెనాలి మునిసిపల్ హైస్కూలు హెడ్‌మాస్టరు శ్రీ ఎల్. ముక్తేశ్వరరావు అధ్యక్షత వహించారు. తెనాలి వి. ఎస్. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. పి. రాగేరాండ్ సభకు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎం. వాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కొలకలూరు హెడ్‌మాస్టర్ శ్రీ జి. వి. రాఘవయ్య పలికులకు స్వాగతం చెప్పారు.

తరగతిలో విద్యార్థుల గరిష్ట సంఖ్యను 35గా నిర్ణయించాలని, ఇప్పటివలే సాధ్యమైతే ఈ సంఖ్యను పెంచుకుంటూ పోరాదని, పెక్షనులు ఎన్నివుంటే అందరు అసిస్టెంటులను నియమించాలని, ట్రెయినింగ్‌కు వెళ్లిన ఉపాధ్యాయుల జాబితాను భర్తీచేయాలని, పాఠ్యాంశాలలో సంస్కృతం స్థానాన్ని పునఃపరిశీలించాలని, పాఠాలు చెప్పడం పూర్తి అయినదనే సమస్య పరిష్కారానికి పనిదినాలు పెంచడంకాక, పీరియడులు తగ్గుజాబితాలో దానిని పరిష్కరించవచ్చును కనుక పాఠాలకు 200 పనిదినాలను ప్రభుత్వం నిర్ణయించాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. హెడ్‌మాస్టర్లు, అసిస్టెంటులు ప్రైవేటు ఫండు నిధులు అయిన అరువులలో ప్రకటించాలని, అసిస్టెంటులను ట్రాన్స్‌ఫర్ చేయడంలో హెడ్‌మాస్టర్ల రిమార్కులనుకూడ గమనించాలని, ప్రతినెల ఒకటవ తేదీన జీతాలు చెల్లాలి అన్నారు, ప్రతి స్కూలుకు కనీసం ఒక గుమస్తాను నియమించాలని జిల్లాపరిషత్తువారికి విజ్ఞప్తి చేశారు.

జాతీయ బహుమతి పొందిన శ్రీ కె. రాజబాబయ్యగారి పేరుమీద 2000 రూ.ల నిధిని ఏర్పాటుచేసి, దానిమీదవచ్చే వడ్డీని, జిల్లాలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ఉత్తమముగా వచ్చే విద్యార్థికి స్కాలర్‌షిప్పుగా ఇవ్వాలని కూడా ఈ సభవారు నిర్ణయించారు.

కొత్త కార్యవర్గానికి శ్రీయుతులు పి. ఆంజనేయప్రసాదరావు అధ్యక్షులు (తురుమెళ్ల), బి. ఎస్. ఆర్. కృష్ణయ్య (గోవాడ), ఎల్. ముక్తేశ్వరరావు (తెనాలి) ఉపాధ్యక్షులు., కె. రామచారి (గుంటూరు) కార్యదర్శి, టి. రామిరెడ్డి (ముప్పాళ్ల), పి. రామమూర్తి (ఉప్పుగుండూరు) సంయుక్త కార్యదర్శులు.

ఉపాధ్యాయుల ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘ కార్యవర్గంవారు శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను సమావేశమై రాష్ట్ర అధికార భాషగా తెలుగును వెంటనే ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

అర్హులైనవారిని అనవసరంగా తొలగించకుండా వుండడానికిగాను జిల్లాల సెలక్షను కమిటీలు ఏర్పడి, వారిద్వారా అర్హులైన ఉద్యోగుల ఎన్నిక జరిపించి, నియామకాలు చేయించడం మంచిదని కూడా ఈ సభవారు సూచించారు.

హెడ్‌మాస్టర్లు రిటైర్ అయ్యేనాటివరకు వారి స్కూళ్ల కాతాలను తనిఖీచేయడం త్వరితంగా పూర్తి చేయించాలని లోకల్ ఫండ్ కాతాల ఎగ్జామినరును కోరారు. ఈ ఏర్పాటుద్వారా హెడ్‌మాస్టర్ల ప్రావిడెంటు ఫండు నిధులు హెచ్చుగా డిపాజిట్ చేసుకొనవలసిన అవసరాన్ని నివారించవచ్చునని వివరించారు.

వచ్చే మహాసభను గుంటూరుజిల్లాలో జరపాలని కూడా తీర్మానించారు.

హెడ్‌మాస్టర్ల పథకం

నిడుబ్రోలు, ఫిబ్రవరి 10 : ఏడవతరగతి వున్న ప్రతిస్కూలుకు శిక్షణ పొందిన హెడ్‌మాస్టరును నియమించే పథకం ఒకటిరాష్ట్ర ప్రభుత్వం యోచనలో కలదని తెలుస్తున్నది. ప్రాథమికవిద్య, సెకండరీవిద్య సాయిని పెంచడానికిగాను దీనిని ఉద్దేశించారట.

విద్యాశాఖలో వికేంద్రీకరణ పద్ధతిని కూడా ప్రవేశపెట్టి ప్రతి రివెన్యూజిల్లాకు ఇంజినీయర్ ఉద్యోగిని విద్యాశాఖనుంచి నియమించదలుస్తున్నారు.

ఉపాధ్యాయులు శిక్షణపొందే వ్యవధిలో వారి జీతాలు లేదా స్టాఫ్‌ఫండ్‌లు ఇవ్వదలచుస్తున్నారని, విధిగా ప్రాథమిక విద్యాబోధన పథకం అమలుకుగాను 3000 మంది ఉపాధ్యాయులను కొత్తగా నియమించగలరని తెలుస్తున్నది. వీటన్నింటికిగాను వచ్చే ఏడాది బడ్జెట్‌లో 115 లక్షల రూపాయలు కేటాయించగలరని భావిస్తున్నారు.

గుంటూరు హిందీ ప్రేమీసుండలి

గుంటూరు, ఫిబ్రవరి 11—హిందీ ప్రచారం చేయటం ఎంతో అవసరం అని,నిజంగా అది దేశసేవ అని, అందుకు ప్రభుత్వంకూడ సహాయపడగలదని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వన్నవనేని వీరయ్యచౌదరి గుంటూరు హిందీ ప్రేమీ మండలివారు శ్రీ మాజేటి గురవయ్య హైస్కూలులో ఏర్పాటు చేసిన యోగ్యతా పత్ర వితరణ సభలో చెప్పారు. మండలి అధ్యక్షులు శ్రీ గుడివాడ పుల్లారావు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ వన్నవ మహాలక్ష్మి నరసింహమూర్తి వివేదిక సమర్పించారు. ఈ సందర్భంలో ప్రముఖ హిందీ అధ్యాపకులు శ్రీ కొడ్డి లింగేశ్వరరావుకు సన్మానం జరిగింది. శ్రీ సోనరాజ్ హరకుమార్ బహుమతులు వమర్చి చారు. శ్రీ గుడివాడ పుల్లారావు యోగ్యతా పత్రాలను బహూకరించారు.

గ్రంథాలయ ఉద్యోగులు

గుంటూరుజిల్లా సంఘం సూచనలు

గుంటూరు, ఫిబ్రవరి 10—రాష్ట్ర గ్రంథాలయ ఉద్యోగుల సంఘాన్ని పరిగణించాలి, ప్రాథమిక గ్రంథాలయ ఉద్యోగులకు సర్వీస్ నిబంధనలు ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్ర లో పనిచేస్తున్న గ్రంథాలయ కార్యదర్శి జీతం స్కేలు పెంచాలని, 1 వ గ్రేడు గ్రంథాలయ ఉద్యోగి జీతం పెంచాలని; 2, 3 గ్రేడ్ ఉద్యోగుల జీతంలోని తేడాలను తొలగించి యిద్దరికి సమానంగా యివ్వాలని; అటెండర్లను రైబ్రరియన్లగాను, జవానులను అటెండర్లగాను మార్పు చేయాలని; గ్రంథాలయ ఉద్యోగులకు ప్రావిడెంటు ఫండు పెన్షన్ సౌకర్యాలు కలిగించాలని; రాత్రి జవానుల జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ గుంటూరు జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం తీర్మానించింది. గ్రంథాలయ అభివృద్ధికి ఉద్యోగుల సంక్షేమానికి ఉన్న డైరెక్టరు శ్రీ రాఘవ రెడ్డి చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ ఈ సమావేశంలో తీర్మానించారు.

నూతన సంవత్సరానికి శ్రీ బి. వెంకటేశ్వర్లు అధ్యక్షులు, శ్రీ చిరాల రాజా రామ మోహన్ ఉపాధ్యక్షులు, శ్రీ హరిరావు కార్యదర్శి ఎన్నుకోబడ్డారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జనవరి 31 వ తేదీన అఖిలభారత సాంస్కృతిక మహోత్సవాలను ప్రారంభించారు.

దండకారణ్యం. గోదావరి ప్రాంతాలలో

విశేష ఖనిజ సంపద

(శనివారం తరువాయి)

గోదావరి ప్రాంతమున గోండ్వన భూమికి బయట "పెంగం (ఏనుగంగా) శిలా పంపాతి" లో క్రింది స్తంభములో నున్నపురాయి, మధ్య భాగమున షీల్ నున్నది. పెంగంగా శిలా పంపాతికి పైనున్న 'నల్లవాయి (వల్ల వాసు) ఇనుకరాతి సమూహము'పై కూడ నున్నపు రాయి కలదు.

పెంగంగా నున్నపురాయి అదిలాబాదు జిల్లాలో కెరిమిరి, కెరంగ్‌ఘాటు వద్ద పెద్ద వాగు లోయలోను, నమేలిగుండి కోర్టుకి వద్దను, ఆసిఫాబాదుకు నైఋతి దిశలో 20 కిలోమీటర్ల మంచి ఆస్బెయిసుగా 46 కిలోమీటర్ల దూరము మంచిరియాలకు బదు కిలోమీటర్ల వరకునూ, ఆదిలాబాదుకు ఉత్తరమున పెంగంగ నుంచి ఆస్బెయిసుగా 30 కిలోమీటర్ల పొడవునా ఆరు కిలోమీటర్ల వెడల్పున వ్యాపించియు కానగనుగు. వల్ల వాయి ఇనుకరాతిపై నున్న నున్నపురాయి రాతి నది లోయలో తూర్పు భాగమునను, తటిగుడ సోమవార పేటల వద్ద కడ్డం పడి లోయలోను కలదు. ఈ చివరి భూమిలో పెక్కువ భాగము నిండియున్న నల్లవాయి ఇనుకరాయి, గోదావరి వద్ద ప్రక్కకు జరుపబడి, కరీంనగరు జిల్లాలోని లోపల నుండి ఆస్బెయిసుగా 72 కిలోమీటర్ల దూరము రామగుండము రైల్వే స్టేషను వద్ద మన్న పుట్నూరు వరకు వ్యాపించి యున్నది. ఈ వ్యాప్తిలో, దీనిపై నున్న నున్నపురాయి వాయవ్యమున గనేశపల్లి వద్దను, ఆగ్నేయమున పుట్నూరు వద్దనూ ఉన్నది. వరంగల్లు జిల్లాలో నున్నపురాయి గిద్దముత్తారంకు దక్షిణమున కొన్ని చోట్ల గలదు.

అదిలాబాదు ఆసిఫాబాదుల 'ఉప్పుపెంటేళ్లు అధ్యక్షులు, శ్రీ చిరాల రాజా రామ మోహన్ ఉపాధ్యక్షులు, శ్రీ హరిరావు కార్య దర్శిగ ఎన్నుకోబడ్డారు.

సిమెంటు శ్రేణికి చెందినవి (మెగ్నీషియా 1.51 శాతమునకు లోపు).గనేశపల్లి పుట్నూరుల వద్ద నున్న నల్లరాయి నున్నపురాతిలో బ్లాస్టు ఫర్నేసు శ్రేణి నున్నపురాయి కూడ దొరుకు ఆశ గలదు.

వరంగల్లు జిల్లాలోని ముడిబాక వద్ద నున్నపురాతి పట్టీలు రెండు కలవు. వీటిలో తూర్పు పట్టీ నుండి ద్రావకశ్రేణి నున్నపురాయి (ఒక నమూనాలో సిలికా అల్యూమినా కలిసి 19 శాతమునకు లోపు) దొరికే అవకాశ కలదు. ఖమ్మం జిల్లాలో చర్లవద్ద తాళ్ళ పేరు కీరు ప్రక్కల నున్నపురాతి నిధులున్నవి.

శ్రీ ఎన్. వి. బి. ఎన్. దత్తు

ఈ నదికి ఎడమ ఒడ్డున నున్న నున్నపురాయి సిలికామయమైనది. కాని కడిడ్డున కల నున్నపురాయి మంచి శ్రేణిదై దీనితో సిమెంటు బ్లాస్టు ఫర్నేసు శ్రేణుల రాయి సుమారు 1.5 లక్షల టన్నులు దొరుకునని 1945లో అంచనా వేసిరి.

డోలోమైటు

ఆదిలాబాదు జిల్లాలో చిన్నూరుకు వాయవ్య దిశన 10 కిలోమీటర్ల దూరముగ 'నిమ్మ పెంగంగా నున్నపురాయి' లోను, కరీంనగరం జిల్లాలో రామగుండము రైల్వే స్టేషను వద్దను, వరంగల్లు జిల్లాలో ములుగు పాఠాల సరస్సుల మధ్యను, ఖమ్మంజిల్లా లోని 'నిమ్మ పాఠాల నున్నపురాయి' లోను మెగ్నీషియా ఎక్కువగా నుండి, కొన్ని రాళ్ళు రసాయనిక సంఘటనలో డోలోమైటును పోలియుండును. సునంస్కరితమగు పాలరాయి మండితోగు, పూబల్లి, దండగుండాలు తకలగూడెం జన్నయవల్లి భూములలో కలదు.

బస్తరు ఖనిజ పరిశ్రమలు

జపానుకు ఇనుపఖనిజం ఎగుమతి చేయుటకై రైలుడీలా నిధులను త్రవ్వ మొదలిడుట వలనను, రైలుడీలాకు విశాఖపట్టణము రేవు నుండి చేయబడుతున్న రైలు మార్గము వలనను, బస్తరులో ఇనుము, ఉక్కు పరిశ్రమ సంభావ్య మగుచున్నది. బ్లాస్టు ఫర్నేసులో ఇనుప ఖనిజపు రాతిని కరగించుటకు అవసరమగు కోకు, కోకును చేయుట కువయోగించు బొగ్గు కోకు బొగ్గు) నుండి మాత్రమే తయారు కాగలదు. అట్టి కోకు బొగ్గు గోదావరి ప్రాంతమున దొరకదు. కాని, బీహారు, పశ్చిమ బెంగాలుల లోని బొగ్గు భూముల నుండి లభించగలదు. విశాఖపట్టణమునకు ఇనుప ఖనిజపు రాతిని తీసుకుపోవు రైళ్ళు, బస్తరుకు తిరిగి వచ్చునప్పుడు కోకు బొగ్గును సులభముగ తీసుకు రాగలవు. ఒక టన్ను హేమటైటు ఖనిజపు రాతిని (ఇనుము 60 శాతము) కరిగించుటకు సుమారు అర్ధటన్ను కోకు అవసరము. ఇంత కోకు 2/3 టన్ను కోకు బొగ్గు నుండి లభించును. అనగా, మూడు వాగ్గన్ల ఇనుప ఖనిజపు రాతిని కరిగించుటకు అవసరమగు కోకు సుమారు ఎనిమిది వాగ్గన్ల కోకు బొగ్గు నుండి ప్రాప్తమగును. రైలుడీలా నుండి ప్రతి యేటా 60 లక్షల టన్నుల ఇనుప ఖనిజపు రాతిని రైలుబండ్ల తీసుకుపోవు నెడల, తిరిగి వచ్చునప్పుడు భద్రముగా తీసుకురాగల కోకు బొగ్గు 22.5 లక్షల టన్నుల ఇనుప ఖనిజపు రాతి నుండి సుమారున 10 లక్షల టన్నుల ఇనుమును ఏటా తయారు చేయుటకు సరిపోవును. 10 లక్షల టన్నుల ఇనుమును కరిగించుటకు నాలుగు లక్షల టన్నుల ద్రావకశ్రేణి నున్నపురాయి అవసరము. బస్తరు జిల్లాలో ద్రావకశ్రేణి నున్నపురాయి డోలోమైటులు ఉనికి తెలిసియే యున్నది ప్రతి యేటా నాలుగు లక్షల టన్నులు చొప్పున 10 ఏండ్ల పాటు ద్రావకశ్రేణి నున్నపురాయి, లేక, డోలోమైటును ఉపయోగించుటకు రమారమి రెండు కోట్ల టన్నుల నిధులనవసరము. ఇంత మాత్రపు నిధుల ఉనికి నిరూపించబడిన యెడల— ఇది సంభవమని ఆశ గలదు— ఒకే కార్కానా దంతే వాడకు దక్షిణమున శంకనీ నదీ తీరమున నిర్మింప సంభావ్య మగును.

సిమెంటు పరిశ్రమ

కాంగేరు నున్నపురాతి నువయోగించి సిమెంటు పరిశ్రమ బస్తరులో నిశ్చయముగ సాధ్యమగుచున్నది. ఒక టన్ను పోర్ట్లండు సిమెంటు నుత్పత్తి చేయుటకు సుమారు 0.42 టన్ను బొగ్గు 1.48 టన్నుల నున్నపురాయి, మెగ్నీషియా లోపోక్షీదములు తక్కువగల కొద్ది అల్యూమినా— నుద్ద, సిమెంటు తూకంలో నాలుగు శాతము జిప్సము కావలసి యున్నవి. కాంగేరు నున్నపురాతి ఆధారముపై 1.5 లక్షల టన్నుల సిమెంటును చేయు కార్కానాను నిర్మించుకోడానికి ప్రతి యేటా 63,000 టన్నుల బొగ్గు, 6,000 టన్నుల జిప్సము అవసరము. బొగ్గు గోదావరి ప్రాంతములోని కొత్తగూడెం బొగ్గు గనులనుండి ప్రాప్తము కాగలదు. ఆ గనులు రైలుడీలా వద్ద చిరరి రైల్వేస్టేషనగు బచేలినుంచి జాగర్‌కొండ దుమ్మగూడెం, భద్రాచలం మీదుగా 175 కిలోమీటర్ల దూరము. బచేలిని కొత్తగూడెంతో రైలుమార్గముద్వారా కలిసిన చాలా ఉపయోగము కాగలదు. దీనివలన దండకారణ్యమునకు నష్టముగా తూర్పు పడమరలకు పూర్తి రైలుమార్గ మేర్పడును. జిప్సము ఈ రెండు ప్రాంతాలకు వెలువల నుంచి తెప్పించుకోవలసి వచ్చును. సిమెంటు పరిశ్రమ జగదల్‌పూర్‌కు పడమట ఇంద్రావతి నదితీరమున నిర్మింపవచ్చును.

ఇనుప పరిశ్రమ

గోదావరి ప్రాంతపు బొగ్గునుండి తీయబడిన ఉపకోకులో చిన్న బట్టీలలో చేసిన పరీక్షల సఫలతవలన, గోదావరి ప్రాంతమున ఇనుప పరిశ్రమ సంభావ్యమైనది. రైలుడీలా ఇనుప ఖనిజపు రాతిని ఎగుమతిచై (త్రవ్వి, ముక్కలుచేసి, శిలీకరించుటలో (1.25–10 సెంటీమీటర్లు) మిగులు ఖనిజపురాతి చూర్ణమును గోదావరి ప్రాంతమునకు తీసుకుపోయి, అక్కడ చిన్న బట్టీలలో బయ్యారం ముస్సుగు ఆంధ్రప్రదేశపు చిన్న నిధుల ఖనిజపు రాతితోపాటు కరగించ వీలుగలదు. రైలుడీలానుండి ఎగుమతిచై ఏటా 40 లక్షల టన్నుల ఇనుప ఖనిజపు రాతిని ఉత్పత్తి చేయుటలో, అక్కడ రమారమి 12 లక్షల టన్నుల ఖనిజపు రాతి మరియు విస్ఫులింగ ఖనిజపురాతి చూర్ణము మిగిలిపోవును. ఖనిజపు గట్టి రాతిలో చూర్ణపు భాగము 30 శాతముండును. ప్రతియేటా 60 లక్షల టన్నులను విశాఖపట్టణమునకు పంపువెడల ఇంకా ఎక్కువ ఖనిజపు రాతిచూర్ణము రైలుడీలా వద్ద ఉండిపోవును. జగదల్‌పూర్‌కు సిమెంటు ముస్సుగు పరిశ్రమల కోసం బొగ్గును తీసుకు వెళ్ళు రైలుబండ్లు, ఖనిజపు రాతి చూర్ణమును తీసుకొని గోదావరి ప్రాంతమునకు తిరిగి రావచ్చును. బ్లాస్టు ఫర్నేసులో వలెకాక చిన్న బట్టీలలో కొంచెము తక్కువ రకము నున్నపురాతినికూడ నూపయోగించవచ్చును. బట్టీ నున్నపురాయి గోదావరి ప్రాంతమున అధికముగానే దొరుకును.

గోదావరి ప్రాంతమున సిమెంటు పరిశ్రమ నెలకొల్పబడియే యున్నది. రైలుడీలానుండి ఎగుమతియగు ఇనుపఖనిజము రాతిలో కొంతభాగము భద్రాచలం వరకు 135 కిలోమీటర్లు) రైలుమార్గముద్వారా (యునూ, తరువాత అక్కడనుంచి గోదావరి నదిపై ధవళేశ్వరమునకు (160 కిలోమీటర్లు)ఆ తరువాత కాలువమీద కాకినాడ (60 కిలోమీటర్లు) పంపవచ్చును. గోదావరినది ఏడాదిలో కనీసము నాలుగు నెలలు, సెప్టెంబరు నుంచి డిశంబరువరకు, నావయోగ్యము. నదిలో తెప్పలు, లాంచీలుకూడ పోగలవు. కాని, కాలువపై తెప్పలుమట్టుకే పోగలవు.

కొత్తగూడెంలో రైలుడీలాను కలుపు రైలుమార్గముద్వారా దండకారణ్యమునుండి నిరు ప్రక్కల పరుగు సులభముగ రవాణా కాగలదు. దీని ఫలితముగ, రైలుడీలా— విశాఖపట్టణము రైలుమార్గముపై ఒత్తిడి తగ్గగలదు. బస్తరు అడవుల నరవ మున్నగు ప్రకృతిక ఉత్పాదనయొక్క రవాణా విషయములో—ఇది ఎక్కువగా ఆంధ్రప్రదేశమునకు వెళ్ళుతుంది. ఆర్థిక దృష్టిలో ఈ రైలుమార్గము లాభదాయకమగును.

రైలుడీలానుండి జపాను (విస్పాన్)కి 40 లక్షల టన్నులు మాత్రమే రైలుడీలా ఇనుపఖనిజపు రాతిని 1966 నుంచి ఎగుమతి చేయు నిర్ణయింపబడినది. బస్తరులో 10 లక్షల టన్నుల బ్లాస్టు ఫర్నేసుకొరకు కావలసిన కోకు బొగ్గును విశాఖపట్టణము నుండి ఏ రైలు వేగన తెచ్చునో, ఆ వేగన్లలోనే ఎగుమతిచేయవలసిన 40 లక్షల టన్నులు కాక అధికముగా 20 లక్షల టన్నులు ఖనిజపు రాతిని విశాఖపట్టణమునకు పంపి, అక్కడ దాని వాధారముతో 10 లక్షల టన్నుల బ్లాస్టు ఫర్నేసు నిర్మాణము చేయవచ్చును. రైలుడీలా విశాఖపట్టణము రైలుమార్గముపై—ఎంత మతియొక్క ఒత్తిడిని తగ్గించే దృష్ట్యాతో కొంత ఖనిజపురాతిని రైలుడీలానుంచి భద్రాచలం, కాకినాడరేవుల మీదుగా ఎగుమతి చేయవచ్చును.

బస్తరులోని కార్కానాను కోకుబొగ్గు ఎక్కడనుంచి ప్రాప్తమగునో, అక్కడనుంచే విశాఖపట్టణమువద్ద కార్కానాకుకూడా అందజేయవచ్చును. ద్రావకశ్రేణి నున్నపురాతి నిధుల గోదావరి ప్రాంతములో దొరికే సూచనలున్నవి. జగ్గయ్యపేట భూమిలో సుమారు 25 కోట్ల టన్నుల సిమెంటు శ్రేణి నున్నపురాయి ఉనికి తెలిసియే ఉన్నది. ఇక్కడకూడా ద్రావకశ్రేణి నున్నపురాయి లభించు ఆశగలదు. బోనకల్లు రైల్వేస్టేషనునుండి రోడ్డు మీద జగ్గయ్యపేట 25 కిలోమీటర్ల దూరము బోనకల్లు విజయవాడ మీదుగా విశాఖపట్టణమునకు 424 కిలోమీటరు దూరము, గుంటూరుజిల్లాలోని పలనాడులో సిమెంటు శ్రేణి నున్నపురాతి ఉనికి తెలిసియే ఉన్నది. ఈ నున్నపురాయి నమూనాలు 71 సి ఎల్ రైజు చేయగా, 28 నమూనాల ఎనాలిసులు ఈ భూమిలో ద్రావకశ్రేణి నున్నపురాతి ఉనికిని సూచించుచున్నవి. పలనాడులోని పిడుగురాళ్ల రైల్వేస్టేషను విజయవాడ మీదుగా విశాఖపట్టణమునకు 463 కిలోమీటర్ల దూరము. కర్నూలు, కడప జిల్లాలలోకూడ ద్రావకశ్రేణి నున్నపురాయి దొరికే ఆశగలదు. ఈ అన్ని భూములలో వైనముగు పరిశోధనలు జరుగవలెను.

రైలుడీలా— కొత్తగూడెం రైలుమార్గం తయారు కాకముందే బస్తరులో సిమెంటు మున్నగు ఇతర పరిశ్రమలను విశాఖపట్టణము నుండి లభించగల బొగ్గుపై నాధారము చేసుకొని నిర్మించ మొదలు పెట్టవచ్చును. జగ్గయ్యపేట పలనాడు భూములలో జరుగుతున్న అన్వేషణల వలన రెండు కోట్ల టన్నుల ద్రావకశ్రేణి నున్నపురాతిని నిధుల ఉనికి నిరూపింపబడిన యెడల— ఇది సాధ్యమని ఆశగలదు— బస్తరులో కన్న ముందుగానే విశాఖపట్టణము వద్ద ఇనుము ఉక్కు పరిశ్రమ సంభావ్య మగును. ఆ నిర్మాణానికి ఇది సదవకాశ మగును.

సారాంశము

రైలుడీలా నుండి విశాఖపట్టణము రేవుకు ఇనుప ఖనిజపురాతిని తీసుకుపోవు రైలుబండ్ల ద్వారా తిరిగి వచ్చేటప్పుడు బస్తరులో 10 లక్షల టన్నుల బ్లాస్టు ఫర్నేసుకు కావలసిన కోకు బొగ్గును తేవచ్చును. బస్తరులో సిమెంటు పరిశ్రమకు కావలసిన బొగ్గును గోదావరి ప్రాంతములోని కొత్తగూడెం బొగ్గుగనుల నుండి లభ్యముచేసి, అటువెళ్లే రైలుబండ్లలో రైలుడీలా ఇనుపఖనిజపు రాతి చూర్ణమును గోదావరి ప్రాంతమునకు చేర్చి, అక్కడ చిన్న బట్టీలలో వినియోగించవచ్చును. ఎగుమతియగు ఇనుపఖనిజపు రాతిలో కొంత భాగమును భద్రాచలం కాకినాడ రేవుల మీదుగా కూడ పంపవచ్చును. రైలుడీలా నుండి విశాఖపట్టణమునకు పోవు రైలుబండ్లపై, నిర్ధారింపబడిన 40 లక్షల టన్నుల ఎగుమతియే కాక, అధికముగా 20 లక్షల టన్నుల ఖనిజపురాతిని పంపి, దాని వాధారముపై విశాఖపట్టణము వద్ద 10 లక్షల టన్నుల ఇనుప కార్కానా నిర్మించుట సంభావ్యము. ఈ అధికమగు వాగ్గను బస్తరులో నెలకొల్ప దగిన బ్లాస్టు ఫర్నేసుకు కావలసిన కోకుబొగ్గును విశాఖపట్టణము నుండి తెచ్చేందుకు అవసరమగును.

రైలుడీలా కొత్తగూడెం రైలుమార్గపు నిర్మాణము జరిగేవరకూ, బస్తరులో ఇనుము కాక ఇతర పరిశ్రమలకు కావలసిన బొగ్గును విశాఖపట్టణము నుండి లభించగల బొగ్గుపై నాధారము చేసుకొని నిర్మించ మొదలు పెట్టవచ్చును. జగ్గయ్యపేట పలనాడు భూములలో జరుగుతున్న అన్వేషణల వలన రెండు కోట్ల టన్నుల ద్రావకశ్రేణి నున్నపురాతిని నిధుల ఉనికి నిరూపింపబడిన యెడల— ఇది సాధ్యమని ఆశగలదు— బస్తరులో కన్న ముందుగానే విశాఖపట్టణము వద్ద ఇనుము ఉక్కు పరిశ్రమ సంభావ్య మగును. ఆ నిర్మాణానికి ఇది సదవకాశ మగును.

సారాంశము

రైలుడీలా నుండి విశాఖపట్టణము రేవుకు ఇనుప ఖనిజపురాతిని తీసుకుపోవు రైలుబండ్ల ద్వారా తిరిగి వచ్చేటప్పుడు బస్తరులో 10 లక్షల టన్నుల బ్లాస్టు ఫర్నేసుకు కావలసిన కోకు బొగ్గును తేవచ్చును. బస్తరులో సిమెంటు పరిశ్రమకు కావలసిన బొగ్గును గోదావరి ప్రాంతములోని కొత్తగూడెం బొగ్గుగనుల నుండి లభ్యముచేసి, అటువెళ్లే రైలుబండ్లలో రైలుడీలా ఇనుపఖనిజపు రాతి చూర్ణమును గోదావరి ప్రాంతమునకు చేర్చి, అక్కడ చిన్న బట్టీలలో వినియోగించవచ్చును. ఎగుమతియగు ఇనుపఖనిజపు రాతిలో కొంత భాగమును భద్రాచలం కాకినాడ రేవుల మీదుగా కూడ పంపవచ్చును. రైలుడీలా నుండి విశాఖపట్టణమునకు పోవు రైలుబండ్లపై, నిర్ధారింపబడిన 40 లక్షల టన్నుల ఎగుమతియే కాక, అధికముగా 20 లక్షల టన్నుల ఖనిజపురాతిని పంపి, దాని వాధారముపై విశాఖపట్టణము వద్ద 10 లక్షల టన్నుల ఇనుప కార్కానా నిర్మించుట సంభావ్యము. ఈ అధికమగు వాగ్గను బస్తరులో నెలకొల్ప దగిన బ్లాస్టు ఫర్నేసుకు కావలసిన కోకుబొగ్గును విశాఖపట్టణము నుండి తెచ్చేందుకు అవసరమగును.

రైలుడీలా కొత్తగూడెం రైలుమార్గపు నిర్మాణము జరిగేవరకూ, బస్తరులో ఇనుము కాక ఇతర పరిశ్రమలకు కావలసిన బొగ్గును విశాఖపట్టణము నుంచి తెప్పించుకూ, విశాఖపట్టణము వద్ద ఇనుము ఉక్కు పరిశ్రమ ముందర నుంచియే స్థాపించవచ్చును.

(ద్రావకశ్రేణి నున్నపురాయి, లేక, డోలోమైటు ఉనికి ఎక్కడెక్కడ నూహింప బడినవో, అక్కడ వాటికోసము వైనముగ పరిశోధనలు వెంటనే జరిపించుట చాల ముఖ్యమైనది.

కూచిపూడి నాట్యాచార్యునికి గుంటూరులో సన్మానం

గుంటూరు, ఫిబ్రవరి 10—కూచిపూడి నాట్యాచార్యులు శ్రీ చింతా రాధాకృష్ణ మూర్తికి గుంటూరులో సన్మానం జరిగింది. రు 116 లు బహూకరించారు. గుంటూరు పురపాలక సంఘ సభ్యులు శ్రీ బందా కోటేశ్వరరావు ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఓంకార క్షేత్రంలో జరిగిన ఈ సభలో కుమారి (వనీల, కుమారి రాజవర్ధని చేసిన దశావతార నృత్యం. గోపికా కృష్ణ నృత్యం అందరి ప్రసంశను పొందింది.

దినఫలం

15-2-1965 సోమవారం

[శక సం 1886 మాఘమాసం 26]

మేషం :

(అశ్వి, భర, కృ 1పా)

అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలకు ఆటంకాలు రావడం వలన మీ మిగిలిన కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. భరణీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారి కంటే బాగా ఉంటుంది.

వృషభం :

(కృ 2, 3, 4పా, రోహ, మృ 1 2పా)

అదాయం మామూలుగానే ఉన్నా వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరడం వలన ఈ దినం సంతృప్తికరంగా ఉంటుంది. ఉద్యోగంలో పాటివారి గౌరవాన్ని పొందగలరు. సంతోషకరమైన వార్తలను వింటారు. కృత్తికా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం :

(మృ 3, 4పా, ఆర్ద్ర పున 1, 2, 3పా)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు కొంచెం శ్రమ మీద నెరవేరతాయి. రావలసిన డబ్బు సమయానికి అందగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో కొత్తవారితో పాటి కలుగుతుంది. సంతానానికి సౌఖ్యం సంతోషాలు లభిస్తాయి. ఆర్ద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

(పున 4పా, పుష్య ఆశ్లే)

మీరు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిది

చైనాకు మరొకసారి భారత్ సలహా

కొలంబో ప్రతిపాదనలు ఆమోదించి చిత్తశుద్ధి చూపాలని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:

కొలంబో ప్రతిపాదనలను ఆమోదించడం ద్వారా సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న చిత్తశుద్ధిని ప్రదర్శించ వలసిందని చైనాను భారతదేశం మరల కోరింది. ఈ ప్రతిపాదనలను చైనా అంగీకరించియుంటే, ఉభయ దేశాల సంబంధాలలో నేటి దుర దృష్టపరిస్థితి కొనసాగేది కాదని కూడా భారతదేశం తెలియజేసింది.

గత నవంబరు 14న చైనా పంపిన లేఖకు భారతదేశం జవాబు వ్రాస్తూ, ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని చైనా మనస్ఫూర్తిగా కోరే పక్షంలో, నేడు అయినా, కొలంబో ప్రతిపాదనలను ఆమోదించి భారతదేశంతో సద్భావంతో సంప్రదింపులు ప్రారంభించవచ్చునని స్పష్టం చేసింది.

ఎంతో కాలంగా ఉభయ దేశాలమధ్య వాస్తవిక ఆధీన సరిహద్దు ఉన్నదనీ, ఆ హద్దువరకు చైనా ఎప్పుడో తన పెత్తనం చెలాయించేదనీ చైనా చెప్పిన వాదాన్ని ఈ లేఖలో భారతప్రభుత్వం నిరాకరించింది.

వాస్తవిక ఆధీన సరిహద్దు అని పిలువబడే ప్రాంతంవరకు 14,500 చదరపు మైళ్ళ ప్రాంతాన్ని చైనా దురాక్రమణద్వారా పొందినదే మీ, ఆక్రమ చర్యను చారిత్రకసత్యంగా వాదించడం, దురాక్రమణను సమర్థించడానికి చరిత్రను తప్పుగా కల్పించడమేనని భారతదేశం హెచ్చరించింది.

ఈ విషయాన్ని కొలంబో రాజ్యాలు అంగీకరించలేదని చైనాకు భారతదేశం మరల గుర్తుచేస్తూ, ఈ సరిహద్దునుండి సైన్యాలను ఉపసంహరించవలసినదిగా కోరింది.

సరిహద్దు వివాదం శాశ్వతంగా పరిష్కారం అయ్యేలోగా చైనా సైనికులను ఉపసంహరించిన ప్రాంతాన్ని నిష్పాక్షిక మండలంగా పేర్కొని ఉభయుల హక్కులకు భంగం లేకుండా ఈ మండల పరిపాలనను రెండు దేశాలపౌర ఉద్యోగులకు అప్పగించాలని కొలంబో ప్రతిపాదనలు స్పష్టం చేస్తున్నాయని భారతదేశం మరోమారు ఈ లేఖద్వారా చైనాకు తెలియజేసింది.

ఈ ప్రతిపాదనలో నివిష్టయాన్ని చైనా ఆమోదించకపోవడమేకాక, ఈ ప్రతిపాదనలకు భంగకరంగా నిష్పాక్షిక మండలంలో తనకు తానుగానే తన స్థావరాలను చైనా నెలకొల్పిందనికూడా ఈ లేఖలో పేర్కొన్నారు.

—:o:—

టర్కీలో ఇనోనూ ప్రభుత్వం పతనం

బడ్జెట్ వీగిపోయిన ఫలితం

అంకారా, ఫిబ్రవరి 14

టర్కీమ్ ప్రధాని ఇస్మత్ ఇనోనూ మిశ్రమ ప్రభుత్వం నిన్న జాతీయ అసెంబ్లీలో పరాజయం పొందింది.

బడ్జెట్‌పై జరిగిన ఓటింగులో ప్రతిపక్షాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేశాయి.

ఆధికారపూర్వకమైన ఫలితాల ప్రకారం ప్రతిపక్షాలకు 225 ఓట్లు, ప్రభుత్వానికి 197 ఓట్లు లభించాయి.

ఫలితాల ప్రకటన అనంతరం శ్రీ ఇనోనూ సభలో మాట్లాడుతూ, తాను వెంటనే మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటుచేసి, రాజీనామా అధ్యక్షునికి సమర్పించగలనని చెప్పారు.

రిపబ్లిక్ పీపుల్స్‌పార్టీ సభ్యులతోను, స్వతంత్రులతోను కలసి 63 డిసెంబర్ 21న తేదీన శ్రీ ఇనోనూ మిశ్రమమంత్రివర్గం ఏర్పడింది. నాలుగు ప్రతిపక్షాలకంటే మిశ్రమ ప్రభుత్వానికి సభలో తక్కువ సానాలు ఉన్నాయి.

ప్రధాన ప్రతిపక్షమైన జస్టిస్‌పార్టీ నాయకుడు శ్రీ సులేమాన్ ఈ వారంభంలో ఒక ప్రకటన చేస్తూ బడ్జెటుపై ఓటు జరిగే సమయంలో శ్రీ ఇనోనూను ఓడించడానికి తాము ప్రయత్నించబడమని, కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి తాము సిద్ధంగా ఉన్నదని చెప్పారు.

శ్రీ ఇనోనూ నిన్న జాతీయ అసెంబ్లీలో బడ్జెట్‌పై ఓటింగుకు ముందు చేసిన ప్రసంగంలో బడ్జెట్టుకు వ్యతిరేకంగా ఓటు చేయడమంటే ప్రభుత్వంపై అపనమ్మకాన్ని ప్రకటించడమే అగునని అన్నారు.

భాషా సమస్యపై దౌర్జన్యం ప్రజాస్వామ్య విరుద్ధం

రాష్ట్రపతి రాధాకృష్ణన్ హెచ్చరిక: సర్వజన అంగీకారానికి కృషి జరగాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:

దక్షిణాదిన భాషా సమస్యపై జరిగిన ఆందోళనను రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు తీవ్రంగా ఖండించారు

దక్షిణాదిన జరిగిన ఉద్యమాలను జేషరతుగా; ప్రజాస్వామ్యం పట్ల విశ్వాస ఘాతుకపు కృత్యాలుగా భావించి ఖండించాలన్నారు డా॥ రాధాకృష్ణన్.

ప్రజాస్వామ్యమంటే సమ్మతి పూర్వక పరిపాలన మనుకున్నప్పుడు, "యిటీవలి సమ్మేళనాలను మనం మనశక్తి సామర్థ్యాలలో నిరోధించడానికి ప్రయత్నం చేశామా? అని మనలో మనమే ఆలోచించుకోవాల్సి వున్నది" అని రాష్ట్రపతి విమర్శించారు.

"రాజకీయ విజ్ఞత అంటే రాజ్యసంఘటనలు ముందుగా తెలుసుకుని, వాటిని నిరోధించడమో లేదా తప్పించడమో అవకాశముయినంతమేరకు చేయడమే న"న్నారాయన.

"ఎల్ భాయి పటేల్ హౌస్" లో పార్టీ సభ్యుల కొత్త హాస్టలు భవనానికి ప్రారంభోత్సవం చేశారు. 'మవలంకర్ ఆడిటోరియానికి' శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి పై విధంగా యిటీవలి దక్షిణాది హింసాత్మక సంఘటనలను తీవ్రంగా ఖండించారు.

"ప్రజాస్వామ్యమంటే హేతుభూతమైన చట్టబద్ధమైన మార్గాలనుగల పరిపాలనము జనాభిప్రాయమైన పరిపాలన మది" అని రాష్ట్రపతి అన్నారు.

హిందీ సినిమాలు...

కలకత్తా, ఫిబ్రవరి 13: కలకత్తా నగరు హిందీ సినిమాలు ప్రదర్శిస్తున్న థియేటర్లన్నీ ప్రదర్శకుల భయంవేత మూసివేశారు. కొందరు యజమానులు హిందీ సినిమాను ఆకస్మాత్తుగా నిలిపి, బెంగాలీ ఆటలు వేశారు. మొత్తంమీద ప్రదర్శనలు సజీవంగా ప్రశాంతంగా జరిగాయని తెలుస్తోంది.

"ప్రాయోపవేశాన్ని విరమించండి"

వినోబాజీకి మద్రాసు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 14—మద్రాసురాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నేడు ఆచార్య వినోబాభావేకు ఒక తంతిని యిస్తూ ప్రాయోపవేశాన్ని విరమించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

హింస వుండరాదని, హిందీని విధించరాదని, లేదా ఇంగ్లీషును విధించరాదని భావేనూచించిన మూడు సూత్రాలను సమర్థించే వారిలో తాను ఒకడినని ఆయన అన్నారు.

మద్రాసు నగరంలోను, రాష్ట్రంలోను మామూలు పరిస్థితి నెలకొన్నదని ఆయన చెప్పారు.

ప్రధానమంత్రి ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేయడం, పార్టీ సమావేశంలో నెహ్రూ హామీల అమలుకు తీసుకొనదగు చర్యలను గురించి వివరించడం మొదలైనవి రానున్న మార్పులను సూచిస్తున్నవని, ప్రధాని అవలంభిస్తున్న వైఖరి పరి అయినదని శ్రీ భక్తవత్సలం విలేఖరులతో చెప్పారు.

ద్విభాషా విధానానికి చట్టబద్ధమైన రక్షణ కలుగగలదని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

శ్రీ భక్తవత్సలం నేటి ఉదయం కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ నందాతో టెలిఫోన్ సంభాషించారు. ఆ తర్వాత కాంగ్రెసు అధ్యక్షుని కలుకున్నారు.

ఫిబ్రవరి 22వ తేదీన ఢిల్లీ వెళ్లడానికి ఆయన సంకల్పించుకొన్నారు.

—:o:—

కృష్ణా జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ

అధ్యక్షుడుగా కలపాల సూర్యప్రకాశరావు ఎన్నిక

(స్వకీయ విలేఖరి)

బందరు, ఫిబ్రవరి 14 : కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీస్ అధ్యక్షుడుగా శ్రీ కలపాల సూర్యప్రకాశరావు నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయన ఈ పదవికి ఎన్నికకావడం ఇది రెండవ పర్యాయం.

ఈ ఎన్నికలను నేటి ఉదయం ఇక్కడ తూర్పు కృష్ణా విద్యాశాఖాధికారి శ్రీ డి. వెంకయ్య నిర్వహించారు.

శ్రీ సూర్యప్రకాశరావు పేరును శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య ప్రతిపాదించగా, శ్రీ ఆకుల కాంతారాయుడు బలపరచారు.

నూతన అధ్యక్షుని ప్రశంసిస్తూ శాసన సభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీయుతులు అయ్యంకి రమణయ్య, పుట్టగుంట శివరామకృష్ణయ్య, మొక్కపాటి వెంకటేశ్వరరావు, డి. కోటేశ్వరరావు, బుచ్చిరామయ్య శ్రేష్ఠి ప్రసంగించారు.

గ్రంథాలయ చట్టం అధ్యక్షుని అధికారాలను పరిమితం చేస్తున్నదనీ, ఈ లోపాన్ని సవరించడానికి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలనీ, అధ్యక్షుని ఎన్నికిమ పంచాయితీ సభ్యుని ఎన్నిక మాదిరిగా 5 ఏళ్లకు ఒకసారు జరపాలనీ పక్షాలు సూచించారు.

పెట్రో - కెమికల్ ఫ్యాక్టరీ స్థాపన

అయిదు దేశాల సంసిద్ధత : శ్రీ కబీర్ వెల్లడి

లూథియానా, ఫిబ్రవరి 14: కలకత్తా సమీపంలోని హాల్దియాలో పెట్రో-కెమికల్ మిశ్రమ కర్మాగారాన్ని ఏర్పాటు చేయడానికి రుమేనియా, ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికా, జర్మనీ తదితర దేశాలు సంసిద్ధతను వెల్లడించాయని కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖామంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నిన్న ఇక్కడి తెలియజేశారు.

ఆర్థికంగా ప్రయోజనదాయకమైన, ఉత్తమమైన ప్రతిపాదనను ఆమోదించగలమని ఆయన చెప్పారు.

సింగల్ ఎరువుల కర్మాగారాన్ని నాల్గవ ప్రణాళికలో విస్తరింపజేయగలమని, పంజాబ్‌లో మరొక ఎరువుల కర్మాగారాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, అయితే రాష్ట్రంలో లభించే సహజ వాయువు, పెట్రోలియంలపై ఇది ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

ఎరువుల ధరలు, పంపిణీల సమస్యలు పరిశీలించడానికి ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించినదని ఆయన తెలియజేశారు.

నాల్గవ ప్రణాళికలో పెట్రోలియం ఉత్పత్తుల పథకాలపై ఆరేడు వందల కోట్లు రూపాయలను ఖర్చుపెట్టగలమని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

విదేశీ నూనెకంపెనీలను జాతీయంచేసే ప్రతిపాదన ఉన్నదా అని అడుగగా అలాంటి దేమీ లేదని ఆయన అన్నారు.

—:o:—

భారత గ్రామంపై పాకిస్తానీల దాడి

సరిహద్దు సైన్యాల కొట్లాటలో ఇరువైపులా గాయాలు

కలకత్తా, ఫిబ్రవరి 14 : 24 పరగణాల జిల్లాలోని పద్మారియా గ్రామంలోని భారత జాతీయులపై ఆయుధాలతో దాడిచేసిన 300 మంది పాకిస్తానీయులపై భారత సరిహద్దు గస్తీదళం కాల్పులు జరపగా ఇద్దరు వ్యక్తులు గాయపడినారని పోలీసులు నిన్నరాత్రి ఇక్కడ తెలియజేశారు.

గాయపడిన ఇరువురు పాకిస్తానీయులను మిగిలిన పాక్ జాతీయులు తమ భూభాగంలోనికి తీసుకుని వెళ్లిపోయారు.

పాకిస్తానీయులు తమ పశువులను భారతీయుల పొలాలలోనికి విడిచిపెట్టారు. దీనిపై భారత జాతీయులు 43 పశువులను పట్టుకొని బంధించారు. వాటిని విడిపించుకొని వెళ్లడానికి 300 మంది పాకిస్తానీయులు పద్మారియా గ్రామంపై దాడిచేశారు.

డాకర్ రాధాకృష్ణన్ పూర్వీకుల నివాసం

హిందీ వ్యతిరేకుల దాడికి గురి అయినట్లు వెల్లడి

మద్రాసు, ఫిబ్రవరి 14 : ఫిబ్రవరి 12వ తేదీన హిందీ వ్యతిరేకులు జరిపిన హింసాయుత కార్యలకు తిరుత్తణిలోని రాష్ట్రపతి రాధాకృష్ణన్ పూర్వీకుల భవనంకూడా గురి అయింది.

ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేడీ విషయాన్ని విలేకరులకు తెలియచేస్తూ ప్రస్తుతం ఒక గ్రంథాలయం వున్న ఆ భవనంలోనికి దాదాపు 500 మంది జనం ప్రవేశించి రాష్ట్రపతి, మద్రాసు విశ్వవిద్యాలయాలు బహూకరించిన విలువైన గ్రంథాలను వీధిలోనికి తెచ్చి నిప్పంటించారని, ఆ పుస్తకాల విలువ అయిదువేల రూపాయల వరకు వుంటుందని చెప్పారు.

గ్రంథాలయంలో హిందీ పుస్తకాలేవీ లేవని ఆయన అన్నారు.

జనసంఘం భవనంపై రాళ్ళవర్షం కురిపించారని, గాజుకిటికీలను బద్దలుకొట్టారని, రాష్ట్రపతి చిత్రపటాన్ని కూడా పాడుచేశారని ఆయన అన్నారు.

నిర్యుద్ధ ప్రపంచం, శాంతి పరిరక్షణ

ప్రస్తుతతరం కర్తవ్యమని భారత రాష్ట్రపతి, ఫిన్లాండ్ అధ్యక్షుల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:

ప్రపంచ శాంతిని పరిరక్షించడానికి నిర్యుద్ధ ప్రపంచాన్ని సృష్టించడానికి తీవ్రంగా కృషి చేయవలసి వున్నదని భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఫిన్లాండ్ అధ్యక్షుడు ఉర్హో కెలేవాకెక్కోనిన్‌లు నిన్న రాత్రి ఇక్కడి పేర్కొన్నారు.

ఫిన్లాండ్ అధ్యక్షుని గౌరవార్థం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటుచేసిన విందుసభలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ ప్రపంచానికి యుద్ధ ప్రమాదం లేకుండా చేసే బాధ్యత ప్రస్తుతం తరంవారిదేనన్నారు. ఈ విషయంలో సహకరించుకొనడానికి మనకు వీలుపడినట్లయితే ఆ విధంగా చేయాలని ఆయన చెప్పారు.

ఫిన్లాండ్ ప్రభుత్వం అటుసోవియెట్ యూనియన్, ఇటు స్కాండినేవియన్ దేశాల విశ్వాసాన్ని చూరగొనడానికి అది అనుసరిస్తున్న విబంధ విధానమే కారణమని ఆయన పేర్కొన్నారు.

ఐక్యరాజ్యసమితి శాంతిసేన నిర్వహణలో ఫిన్లాండ్ తోడ్పడుతున్నందుకు, అణ్వస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందాన్ని అది ఆమోదించినందుకు ఆయన తన హర్షాన్ని తెలిబుచ్చారు.

ఫిన్లాండ్, భారత దేశాల మధ్య గల సాంస్కృతిక సంబంధాలను గురించి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రస్తావిస్తూ రానున్న సంవత్సరాలలో ఈ సంబంధాలు పటిష్టం కాగలవని తాను ఆశిస్తున్నానన్నారు. నేపా కాగితం మిల్లుకు, తదితర సంస్థలకు ఫిన్లాండ్ చేస్తున్న సహాయాన్ని ఆయన ప్రశంసించారు.

బాల్టిక్ ప్రాంతాన్ని అణ్వస్త్ర రహిత మండలంగాయాపాందించాలని 1964లో శ్రీ కెక్కోనిన్ ప్రతిపాదించారని, అదే సమయంలో సోవియెట్ ప్రధాని గూడా అదే ప్రతిపాదనను చేశారని ఆయన అన్నారు.

ఫిన్లాండ్ అధ్యక్షుడు ప్రసంగిస్తూ సిద్ధాంతాలతోను, సాంఘిక విధానాలతోను సంబంధం లేని శాంతియుతసహజీవనం, నిర్మాణాత్మకమైన సహకారాలే ప్రపంచ రాజ్యాల మధ్య సంబంధాలకు ప్రాతిపదికలని తాము భావిస్తున్నామని చెప్పారు.

గత రెండు సంవత్సరాలుగా అంతర్జాతీయ ఉద్రిక్తతను సడలించడానికి జరిగిన కృషివల్ల ముఖ్యమైన ఫలితాలు లభించాయని, పరిస్థితి మెరుగుపడడం కొనసాగగలదన్న ఆశ ఇనుమడించినదని ఆయన అన్నారు.

అయితే ఉద్రిక్తతను నిజంగా సడలించడానికి అవసరమైన అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం, అణ్వాయుధ పోటీల నిరోధం సాధన లక్ష్యం చాలా దూరంలో వున్నదన్న విషయాన్ని మనం మరువలేమని ఆయన చెప్పారు.

నిరాయుధీకరణ సమస్యకు పరిష్కారం అగ్రరాజ్యాల చేతులలో వున్నదని, అయినా ఏ ఇతర దేశం కూడా నిరాయుధీకరణ సాధనకు కృషి చేయకుండా వుండరాదని ఆయన అన్నారు.

అన్ని దేశాలకు ఉచితానుచితాలను నిర్ణయించుకొనే హక్కు వున్నదన్న విషయాన్ని మన ఉభయ దేశాలు అంగీకరిస్తున్నవని ఆయన చెప్పారు.

శాంతి, అంతర్జాతీయ అవగాహనల సాధనకు భారత్ చేస్తున్నకృషిని ఫినిష్ ప్రజలు ఆసక్తితో పరిశీలించి అనుసరిస్తున్నారని ఆయన అన్నారు.

శ్రీ కెక్కోనిన్ నిన్న సాయంకాలం, రాజఘాట్‌ను, శాంతివన్ని సందర్శించి గాంధీ, నెహ్రూ, సమాధులపై పుష్పగుచ్ఛాలను వుంచారు.

రేడియో న్యూస్‌రీల్ ఇంటర్వ్యూలో శ్రీ కెక్కోనిన్ మాట్లాడుతూ మహాత్మాగాంధీకి జోహార్లను అర్పించారు. గాంధిజీ సిద్ధాంతాలను ప్రపంచమంతటా గుర్తించడం జరిగినదని ఆయన అన్నారు.

స్వర్గీయ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రాజకీయ విజ్ఞత తమపై చెరగని ముద్రను వేసినదని ఆయన చెప్పారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం వారు నిన్న డాక్టర్ కెక్కోనిన్‌కు డాక్టర్ ఆఫ్ లాస్ గౌరవ బిరుదును ప్రదానం చేశారు.

కొలంబో, ఫిబ్రవరి 13. సింహళంలో చైనీయుల కార్యకలాపాలను గురించి వార్తాపత్రికలు ప్రచురించిన వార్తలను ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో బండారునాయకే ఖండిస్తూ, వాటిని అబద్ధప్రచారంగా అభివర్ణించారు.

చైనీయులతోపాటు వివాద యాత్రలకు వచ్చిన జర్మనులు, జపానీయులు ముప్పగు దేశాల వారెందరో ఇక్కడ ఉన్నారనీ, పారిశ్రామిక ప్రదర్శన సందర్భంగా చైనీయులు వచ్చారనీ ఆమె అన్నారు.

హిందీని బలవంతంగా రుద్దుతున్నారన్నది పొరపాటు

రాజస్థాన్ ముఖ్యమంత్రి అభిప్రాయం

కాన్‌పూర్, ఫిబ్రవరి 14: హిందీ బలవంతంగా హిందీ యేతరులమీద రుద్దుతున్నారని అనుకొని, దక్షిణాదిన ఆందోళన చేయడం జేసబుగా వుందని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా అన్నారు.

అక్కరలేని వారిమీద దానిని బలవంతంగా రుద్దుతున్నారని అనుకోవడం పొరపాటన్నారు.

వ్యతిరేకాందోళన అపార్థం చేసుకోడం వల్లనే జరుగుతున్నదని శ్రీ సుఖాడియా అన్నారు. హిందీ అధికారభాషగా వాడ సంవత్సరాల క్రితమే రాజ్యాంగంవల్ల నిర్ణయింపబడిందనీ, ప్రస్తుతం దాన్ని ప్రశాంతంగా ఎలా ప్రవేశపెట్టాలా అన్నదే సమస్య అని రాజస్థాన్ ముఖ్యమంత్రి అభిప్రాయం.

కాన్‌పూర్ పౌర సన్మానానికి సమాధానం చెబుతూ ఇప్పటికే దక్షిణాది ఆందోళన దేశానికిగల మంచిపేరును చాలావరకు పాడు చేసిందనీ, ఇకనైనా ఈ ఆందోళన ఆపమనీ మద్రాసునుద్దేశించి అన్నారు.

రానున్న ముఖ్యమంత్రులసభ ఈభాషావివాద సమస్యను అన్ని కోణాలకు ఇక తలయిత్తకుండా పరిష్కారాల పర్యగలదని ఆశిస్తున్నామన్నారు శ్రీ సుఖాడియా.

వెల్‌కం క్రికెట్ పోటీలు ముగింపు

ఫైనల్స్‌లో ఐ. సి. ఎఫ్ ఘనవిజయం

విజయవాడ, ఫిబ్రవరి 14: పి. లక్ష్మణరావు, చన్స్ నిర్వహిస్తున్న వెల్‌కమ్ క్రికెట్ పోటీలు నేడు ఇక్కడ ముగిశాయి. నేటి ఫైనల్స్ పోటీలో పెరంబూరు ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ జట్టు విజయవాడ జట్టుపై గెలుపొంది రోలింగ్ ట్రోఫీని సంపాదించుకున్నది.

ఐ. సి. ఎఫ్. జట్టు ఆరు వికెట్లకు 45 పోవర్లలో 240 పరుగులు చేసింది. ఆ జట్టులోని జి. ఆర్ మారుతి ప్రతిభావంతంగా బ్యాటింగ్ చేశాడు.

విజయవాడ జట్టు 40.5 పోవర్లతో 121 పరుగులు సాధించింది.

నేటి పాయంకాలం వెల్‌కం హోటల్ గార్డెన్స్‌లో జిల్లా కలెక్టర్ శ్రీ అలీజాద్ అలీఖాన్ అధ్యక్షతన బహుమతి ప్రదానోత్సవ సభ జరిగింది.

డాక్టర్ పి. రామకృష్ణారావు స్వాగతం చెప్పారు. శ్రీ పి. భోజారావు కార్యదర్శి నివేదికను సమర్పిస్తూ ఈ ఏడాది పోటీలలో మొత్తం 31 జట్టు పాల్గొన్నాయని తెలిపారు.

కలెక్టర్ శ్రీ అలీఖాన్ మాట్లాడుతూ కామన్వెల్త్ దేశాలలో క్రికెట్ ఎంతో అభివృద్ధి చెందినదని విజయవాడలో ఆ ఆటకు ఇంతటి ప్రోత్సాహం లభించటం హర్షదాయకమని అన్నారు.

శ్రీమతి సతీదేవన్ విన్నర్స్‌కు, రన్నర్స్‌కు బహుమతులను పంచి పెట్టారు. ఆటలో ప్రతిభ చూపిన శ్రీయుతులు జె. నరసింహారావు, గోపాలకృష్ణ, జె. ఆర్. మారుతి, [illegible] స్వామి, బి. ఆర్. పటేల్, డబ్ల్యు [illegible] వీరభద్రులకు ప్రత్యేక బహుమతులు లభించాయి.

శ్రీ పి. మాధవరావు వందన సమర్పణ చేశారు. తర్వాత మెల్విన్ బృందం సంగీత కచేరి జరిగింది.

—:o:—

బిరేన్ మిత్రా వారసుడు

భువనేశ్వర్, ఫిబ్రవరి 14 : శ్రీ బిరేన్ మిత్రా స్థానే ఒరిస్సా కాంగ్రెస్ శాసనసభా పక్షం కొత్త నాయకుడిని శాసనసభ్యులందరే ఎన్నుకొనగలరని కాంగ్రెస్ శాసనసభా పక్షం కార్యదర్శి శ్రీ ప్రతాప్‌చంద్రమహాపాత్రి నేడు ఇక్కడ విలేకరులకు తెలియజేశారు.

ఒరిస్సా కాంగ్రెసు శాసనసభా పక్షం కొత్త నాయకుని ఎన్నుకొనడంకోసం ఫిబ్రవరి 19వ తేదీన ఇక్కడ సమావేశమవుతుంది.

నాయకుని ఎన్నిక సీక్రెట్ బాలెట్ పద్ధతిలో జరగగలదని తాను ఆశిస్తున్నానని శ్రీ మహాపాత్రి చెప్పారు.

శాసనసభా పక్షం సమావేశానికి అధిష్ఠానం పరిశీలకుని పంపే విషయమై ఇంత వరకు ఎలాంటి నిర్ణయం రాలేదని, బహుశా అవసరం ఉండకపోవచ్చునని ఆయన అన్నారు.

శ్రీ మహాపాత్రా వారసుడుగా కాగల అవకాశాలున్న వ్యక్తుల పేరు చెప్పడానికి ఆయన నిరాకరించారు.

జోర్డాన్‌లో కొత్త ప్రభుత్వం

తల్‌హౌనీ మంత్రివర్గం రాజీనామా ఫలితం

అమ్మాన్, ఫిబ్రవరి 14 : ప్రధాని బహిజత్—ఆల్—తల్‌హౌనీ నాయకత్వంనగల జోర్డానియన్ ప్రభుత్వం నిన్న హాస్పేన్ రాజుకు రాజీనామాను సమర్పించింది.

శ్రీ తల్‌హౌనీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే తమ రాజీనామాకు ఆయన ఏ కారణం చెప్పలేదు. అయితే ఆరోగ్య కారణాలవల్ల ఆయన రాజీనామా ఇచ్చినట్లు చెప్పబడుతున్నది.

ఇప్పుడు శ్రీ నాస్సేఆల్ ఇబ్ నాయకత్వాన నిన్నరాత్రి జోర్డాన్‌కు కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు.

పెనమలూరులో దొమ్మీ : 12 మందికి గాయాలు

విజయవాడ, ఫిబ్రవరి 14: ఈ సమీపంలోని పెనమలూరు గ్రామంలో ఈవేళ ఉదయం రెండు వర్గాలవారి మధ్య దొమ్మీ జరిగి 12 మంది గాయపడినట్లు తెలుస్తోంది

పెనమలూరు ఇక్కడకు ఏడుమైళ్ల దూరంలో ఉన్నది. దొమ్మీలో ఉభయ పక్షాలవారు కత్తులు, బరిసెలు మొదలైన ఆయుధాలు ఉపయోగించినట్లు కూడా తెలిసింది.

గాయపడినవారు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఈ వార్త అందిన వెంటనే విజయవాడ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ గోవిందరాజులు, ఒక ఇన్‌స్పెక్టర్‌ను కొంత మంది సిబ్బందిని పెనమలూరు పంపారు. దర్యాప్తు జరుగుతోంది.

ఆలస్యంగా రైళ్ళు రాకపోకలు

విజయవాడ, ఫిబ్రవరి 14: మద్రాసునుంచి ఇక్కడికి వచ్చే రైళ్లు నేడు కొద్ది గంటలు ఆలస్యంగా చేరాయి. ఉదయం వచ్చే మద్రాసు హౌరామెయిల్ రెండున్నరగంటలు ఆలస్యంగా వచ్చింది. పాసింజరుబళ్లుకూడ కొంత ఆలస్యంగా వస్తున్నాయి.

ఢిల్లీనుంచి మద్రాసు వెళ్లే గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ నేడు 3 గంటలు ఆలస్యంగ ఇక్కడికి వచ్చింది.

హౌరాలైనుంచివచ్చే రైళ్లుమామూలుగానే వస్తున్నాయి. కొన్ని రైళ్లుమాత్రం 1—2 గంటలు ఆలస్యంగా వస్తున్నాయి.



భారతదేశపు జనాభాలెక్కలు 1961

కేంద్ర సంపుటములు

సంపుటి 1 — ఇండియా : మూడవ భాగము (i) హౌస్ హోల్డ్ ఎకానమిక్ టేబుల్స్ (14 రాష్ట్రాలు)

రచయిత : అశోకమిత్రా, రిజిస్ట్రార్ జనరల్, ఇండియా.

వెల : డిలక్సు ప్రతి : రూ. 16—75 పై. లేదా 39 షిల్లింగుల 1 పెన్నీ లేదా 6 డాలర్లు 3 సెంట్లు.

సాదా ప్రతి : 5—75 పై. లేదా 13 షిల్లింగుల 5 పెన్నీలు లేదా 2 డాలర్లు 7 సెంట్లు.

డెమీ క్వార్టో : నోట్— 16 పేజీలు, స్టాటిస్టిక్స్ 330 పేజీలు.

1961 భారతదేశ జనాభా లెక్కలలో మొదటిసారిగా, ప్రతి కుటుంబమును ఒక ప్రత్యేక విభాగముగా స్వీకరించి సమాచారము సేకరించబడినది. ఈ సేకరించబడిన సమాచారము ప్రధానముగా కుటుంబ వ్యవసాయమునకు కుటుంబ సంబంధమైన పరిశ్రమలకు మరియు కుటుంబములో పనిచేయువారికి సంబంధించినది. 20 శాతము కుటుంబములను నమూనాలుగ గ్రహించి ఈ సమాచార పట్టికలు తయారుచేయబడినవి. ఈ ప్రస్తుతపు సంపుటము ఉత్తర ప్రదేశ్‌తప్ప తక్కిన రాష్ట్రాల అన్నింటికొరకు తొమ్మిది పట్టికలు (నిమ్నజాతి తరగతులకొరకు నిమ్నజాతి తెగలకు ప్రత్యేకించిన ఒక పట్టికతోసహా) కలిగియున్నది. కుటుంబ వ్యవసాయము మరియు కుటుంబ పరిశ్రమల సందర్భములో కుటుంబ మిత వ్యయానికి సంబంధించిన కార్యకలాపాలు ఇందులో ప్రకాశముగా తరిచబడినవి.

పుస్తకములు లభించు స్థలము :

ది మేనేజర్ ఆఫ్ పబ్లికేషన్స్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా పబ్లికేషన్స్ బ్రాంచ్, సివిల్ లైన్స్, ఢిల్లీ—6 లేదా అతని స్థానిక ఏజంట్స్.

DA-64-569

Freedom of thought, expression, dissemination of news and information—the loss of these freedoms can make a mockery of that larger freedom we hold so dear!

ITEM: India's 1963-64 imports bill was Rs. 1,149 crores: Of this only Rs. 6.96 crores was for newsprint: In 1956 the newsprint import bill was Rs. 6.66 crores: No increase in 8 years.

ITEM: Average rates for newsprint entitlement are pegged at 1957 level: Buffer stocks are frozen at 1959 consumption: Circulations are restricted to 1961 level. Could there be a stricter control!

ITEM: Even newsprint tonnage consumed according to Government notifications amounting to 2½—3 months' entitlement has not been replaced.

The number of daily newspapers in India in 1956 was 424. In 1964 it rose to 610—an increase of 186 in daily newspapers alone. Hundreds of weeklies and periodicals have also made their appearance since 1956: But the foreign exchange allocation for newsprint has remained stationary.

Issued by The Indian & Eastern Newspaper Society.


"కుదుపులేకుండా వుంచిరడూ! పైర్‌సోర్స్‌మీద పోతూన్నట్లు"
EP-ST-21
కుదుపులేకుండా మెత్తగా నడిచేటందుకు పైర్‌

రెండోరోజు కేంద్ర మంత్రివర్గం సమావేశం: ఉద్రిక్తతపై చర్చ

కృష్ణమాచారిచే మద్రాసు స్థితి వివరణ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 14 :

కేంద్ర మంత్రివర్గం యిక్కడ నిన్న సమావేశమై హిందీ ఉద్రిక్తత గురించి మరికొన్ని విషయాలు పరిశీలించారని తెలుస్తోంది.

రోజూ దక్షిణాది ఉద్రిక్తత తగ్గేవరకూ సమావేశమవ్వాలనే ముఖ్యమంత్రి నిర్ణయాన్ని పునస్కరించుకుని ఈ సమావేశం నిన్న నిక్కడ జరిగింది.

క్రితం రాత్రి మద్రాసులోని పరిస్థితులను అవగాహన చేసుకుని తిరిగివచ్చిన కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తన అభిప్రాయాలను, మంత్రివర్గానికి చెప్పారని భావింపబడుతోంది.

ఇవాళ సమావేశంలో ఫిబ్రవరి 17వ తారీఖునాడు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి చేయనున్న ప్రసంగంకూడా చర్చనీయాంశమైనట్లు తెలుస్తోంది.

సిద్ధం చేయబడ్డ రాష్ట్రపతి ప్రసంగంలో భాషా సమస్య ప్రమేయం ఉన్నదని తెలుస్తోంది. బహుశా ఈ ప్రసంగంలో "నెహ్రూ ఇచ్చిన వాగ్దానాలను అక్షరాల పాటిస్తాము" అనే విషయం మరోసారి స్పష్టంచేయబడవచ్చును అనుకుంటున్నారు.

23, 24 తేదీలలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇదే విషయంపై సమావేశమై చర్చించనున్నారు గనుక 17వ తేదీన రాష్ట్రపతి ఉభయసభలను ఉద్దేశించేసే ప్రసంగంలో భాషా విషయం ప్రస్తావన కున్నంగానే ఉండవచ్చును.

నెహ్రూ హిందీయేతరులకు చేసిన హామీలను ఏ విధంగా అమలు చెయ్యగలము అని ఆలోచించేటప్పుడు రేపు కాబోయే ముఖ్యమంత్రుల సభ, వాటికైతే తానున్నాయి హామీ ఇవ్వకూడా ? అనేకూడా సమాలోచించగలరని భావిస్తున్నారు.

మంత్రివర్గ సమావేశం అయిన వెంటనే కేంద్రప్రభుత్వ సీనియర్ కార్యదర్శులు సమావేశమై దక్షిణాది ఉద్రిక్తత పరిస్థితులను చర్చించగలరని తెలుస్తోంది.

భక్తివత్సలం ప్రకటన

ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం తాము ఇతర హిందీయేతర ప్రాంతాల ముఖ్యమంత్రులతో సమావేశాలు జరుపుతామని చెప్పారు. ఈ నెల 23, 24 తేదీలలో జరిగే ముఖ్యమంత్రుల సభకు తాము వెళ్లినప్పుడు మిగిలిన దక్షిణాది ముఖ్యమంత్రులను "శాశ్వతంగా ద్విభాషా విధానం" కొనసాగేటట్లు నిర్ణయం జరగడానికి తాము కృషి చేస్తామని కోరుతామని శ్రీ భక్తవత్సలం చెప్పారు.

అదిలా వుండగా ఫిబ్రవరి 17వ తేదీన జరిగే తమిళనాడు విద్యార్థి మండల ఇష్టసభ్య సమావేశానికి హాజరుకావలసిందిగా ఆంధ్ర, కేరళ, మైసూర్, పుదుచ్చేరి, బెంగాల్, మహారాష్ట్రాల ప్రతినిధులను రమ్మని ఆహ్వానాలు పంపారు.

కోయంబత్తూర్‌లో ప్రశాంతత

కోయంబత్తూరు, ఫిబ్రవరి 14—మూడు రోజుల ఉద్రిక్తత తర్వాత కోయంబత్తూరు పేట మామూలు పరిస్థితులలోకి వచ్చింది.

సాయంకాలం వరకూ ఎట్టి సంఘటనలు జరగనట్లుగా వర్తమానం లేదు. నగరంలో గత మూడు రోజుల నుంచీ మూసివేయబడిన కేంద్రాలను యివాళ తెరవారు. పనిమాల, రాపిహెచ్ ఒళ్ళు అన్నీ తెరచారు. సీగిరి నుంచి మదురైకు పోయే ఎక్స్‌ప్రెస్ రైలు మాత్రం రాలేదు. అక్కడికి అందుకున్న పరిస్థితులు మామూలు పట్టి పాలనలో పరిస్థితులు కూడా ప్రశాంతంగా వున్నాయి. అయితే మిలిటరీ గస్తీ వున్నది.

తిరుచిలో ప్రశాంతత

తిరుచిరాపల్లి పరిస్థితులు వేగం మామూలుగా వున్నాయి. అల్లర్లు కారణంగా ఆగిపోయిన రైళ్ళు తిరిగి నడుపుతున్నారు

పుదుచ్చేరిలో

పుదుచ్చేరి, ఫిబ్రవరి 13 : నిన్న పుదుచ్చేరి పాంతంలో కలుపులకు గాయపడ్డ ఒక వ్యక్తి చేసిన మృతిచెందాడు. సైన్యం కాల్పులకు నిన్న నిముగురు గాయపడ్డారన్నది పాలకులకు తెలియంది. నగరం చేరుకు మామూలుగా వుంది.

నిరాహారదీక్ష విరమణ

కోయంబత్తూరు, ఫిబ్రవరి 13 : హిందీకి వ్యతిరేకంగా మారణ రోజులుగా నిరసన ఎదుర్కొన్న కాంగ్రెస్ ఎం ఎల్. ఎ. శ్రీ పుదిలింగం అనే అయన నేడు దీక్ష విరమించారు.

ఇంగీషుకు రాజ్యాంగ తొలగించడానికి పోరు కావాలని ఈయన విరమణ ప్రకటించారు.

సేలంలో కాల్పులు

సేలం, ఫిబ్రవరి 13 : పోలీసులు నిన్న శుక్రవారం ఎమక్కాల్‌లో కాల్పులు జరిపారు. పోలీసు స్టేషన్‌కి 3 వేల మంది పోలీసు, స్టేషన్‌ను తగులబెట్టటానికి ప్రయత్నం చేయగా పోలీసులు కాల్పులు జరిపారు. 6గురికి గాయాలు తగిలాయి. వారిని ఆసుపత్రిలో చేర్చారు.

పెట్రోలు డబ్బాలు, నిప్పులు పట్టుకుని జనం పోలీసు స్టేషన్‌పైకి దాడిచేశారు. రాళ్లు రువ్వటం ప్రారంభించారు. అదే సాయంకాలం ఒక విద్యార్థి ప్రదర్శకుల సంఘంకూడా పోలీసులు లాఠీ చార్జీతో విరుచుకుపడ్డారు.

శ్రీ పి. సూర్యప్రకాశరావు నిరసన వ్రతం

రాజమండ్రి, ఫిబ్రవరి 14 : మద్రాసు రాష్ట్రంలో జరిగిన హింసాయుత చర్యలు పట్ల, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్‌కైరాన్ హత్యపట్ల తన నిరసన తెలియజేస్తూ రాజమండ్రికి చెందిన 72 సంవత్సరాల కాంగ్రెస్‌వాది శ్రీ పి. సూర్యప్రకాశరావు నిన్నటినుంచి నిరసనవ్రతాన్ని ప్రారంభించారు. ఈ నిరసనవ్రతం పదిరోజులపాటు జరుగుతుంది.

ఇథియోపియా చక్రవర్తి, చక్రవర్తిణి ఫిబ్రవరి 1 న అధికారిక పర్యటనకు వచ్చిన సందర్భంలో, ఇథియోపియా చక్రవర్తి, హెయిలీసెలాసీ, రాణికి తమ భర్త విక్టోరియా రాణికి నిండు చేతులు నింగిలో పైకెత్తి నమస్కరిస్తూ రాణి వచ్చినప్పుడు, చక్రవర్తి హెయిలీసెలాసీ తమకు స్వాగతం చెప్పినప్పటి చిత్రం (యు. పి. ఐ.)

కార్యక్రమాల విస్తరణకు స్వతంత్రపార్టీ నిర్ణయం

వచ్చే ఎన్నికలకు ఆంధ్రలో ప్రధాన ప్రతిపక్షం కావాలని ఆశయం

లండన్, ఫిబ్రవరి 14 :

వచ్చే సాధారణ ఎన్నికలలో లోక్‌సభలో దాదాపు 125 స్థానాలు గెలుచుకోవాలని కాంగ్రెస్ మెజారిటీని తగ్గించాలనీ ఒరిస్సా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో తమ పార్టీ గానీ, తమ పార్టీ నాయకత్వం గానీ ప్రయత్నాలను ఏర్పాటు చేయాలనీ స్వతంత్రపార్టీ తన లక్ష్యాలుగా నిర్ణయించుకుంది.

ఇక్కడ రెండు రోజుల పాటు జరిగిన పార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశంలో పై నిర్ణయాలు తీసుకున్నారు. వచ్చే ఎన్నికలలో ఆంధ్ర ప్రదేశ్‌లాంటి మరికొన్ని రాష్ట్రాలలో ప్రధాన ప్రతిపక్షంగా ఎన్నికయ్యే రీతిలో తన కార్యక్రమాలను విస్తరించాలని కూడా ఈ సమావేశం నిశ్చయించింది.

సమావేశ తీర్మానాలను పత్రికలవారికి పార్టీ కార్యకర్త శ్రీ ఎం. ఆర్. మసానీ వివరిస్తూ, పార్టీ వ్యవస్థకు సంబంధించి కార్యకర్తల సమర్పించిన నివేదికను అనుసరించి పై నిర్ణయాలు జరిగాయని చెప్పారు. ఈ నివేదికలో చేసిన సూచనలను కౌన్సిల్ ఆమోదించి, వాటిని పటిష్ఠంగా అమలు చేయాలని తీర్మానించింది.

శ్రీ మసానీ తీర్మానాలను వివరిస్తూ, ఇలా చెప్పారు: "వచ్చే ఎన్నికలలో 125 లోక్‌సభ స్థానాలను గెలుచుకోవాలని సభ తపాపార్టీ శిబిరాలను ఏర్పాటుచేసి తగు శిక్షణ ఇస్తారు".

మద్రాసునుండి నిన్న శ్రీ పి. రాజగోపాలాచారి ఇక్కడికి వచ్చారు. ఈయన నేడు జనరల్ కౌన్సిల్ చర్చలో కొద్దిసేపు పాల్గొన్నారు. రాజాజీ గొంతు నొప్పితో బాధపడుతున్నట్లు శ్రీ మసానీ తెలిపారు.

అధ్యక్షపదవికి శ్రీ రంగా ఎన్నిక

స్వతంత్రపార్టీ అధ్యక్షపదవికి ఆచార్య ఎన్. జి. రంగా, ప్రధాన కార్యదర్శి పదవికి శ్రీ ఎం. ఆర్. మసానీ ఈ రోజు జరిగిన పార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశంలో మరల ఎన్నికయ్యారు.

కార్యవర్గంలోని ఇతరులు : శ్రీ కె. ఎం. మున్షీ, శ్రీ ఎం. రత్నస్వామి, శ్రీ జతీందర్ ఉద్దామసింగ్‌సీగోళే, శ్రీమతి గాయత్రీదేవి, ఉపాధ్యక్షులు; శ్రీ హోమీమోడీ, డాక్టర్ ఆర్. సి. కూపర్, శ్రీ చరన్‌జిత్‌రాయ్ కోశాధికారులు; శ్రీ ఎన్. దండేకర్ సహాయ కార్యదర్శి.

పార్టీ జాతీయ కార్యవర్గానికి ఈ క్రింది ఇరవైమంది ఎన్నికయ్యారు. శ్రీ పి. రాజగోపాలాచారి, శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి (ఆంధ్ర), సర్దార్ బసంత్‌సింగ్ (పంజాబ్), శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్, శ్రీహరిహరదాస్, శ్రీ పి. కె.దేవ్ (ఒరిస్సా) శ్రీ లక్ష్మణసింగ్, శ్రీమాంధాతాసింగ్ (రాజస్థాన్) శ్రీజీవ్‌రాజ్ పాట్లా, శ్రీ లోబోప్రభువుమైనూరు శ్రీ జైలాభాయ్ పరేఖ్, శ్రీ జైదేవ్‌సింగ్ శ్రీ దయాభాయ్‌పరేఖ్ (గుజరాత్), శ్రీ బి. పి. సింగ్, శ్రీరాంసింగ్ (యు.పి.), శ్రీమతి శాంతాబాయ్‌గులాబ్‌చంద్ (మహారాష్ట్ర) చౌదరి ఇందర్‌సింగ్ (పంజాబ్), శ్రీ కె.కె. రుదిరిల్ల (కేరళ), శ్రీ బి.కె. సుందరం (మద్రాసు).

పార్టీ కార్యవర్గానికి, జాతీయ కార్యవర్గానికి ఎన్నికైనవారు రెండేళ్లపాటు పదవులలో ఉంటారని శ్రీ మసానీ తెలియజేశారు.

కేరళ ఎన్నికలు :

అతివాద మితవాద కమ్యూనిస్టుల చిత్ర వైఖరి

విడివిడిగా పోటీ స్థానే పరస్పరం పోటీ

పద్దతులు: 73% సీట్లకు ముక్కోణపుపోటీలు

త్రివేంద్రం, ఫిబ్రవరి 13 : వచ్చే నెల 4వ తేదీన జరిగే కేరళ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో 77% స్థానాలకు ముగ్గురుగాని, అంతకన్నా ఎక్కువగాని పోటీ చేస్తున్నారు మొత్తం 291 మంది ఉపసంహరించుకున్నారు నలుగురి చొప్పున ఖాన్దులను రిటర్నింగ్ ఆఫీసరు త్రోసి పుచ్చారు పోతే ఇప్పుడు 133 స్థానాలకు 558 మంది పోటీ చేస్తున్నారు.

1960 మధ్యంతర ఎన్నికలలో 126 స్థానాలకు 312 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

1960 లో మధ్యంతర పోటీ 78 నియోజక వర్గాలలో జరిగగా, ఇప్పుడు మరిన్ని స్థానాలకు మూడే అంతటి పోటీ జరుగుతోంది.

ఇదివరకు కాంగ్రెస్, పి. ఎస్. పి., ముస్లిం లీగ్ పార్టీలు కలసి కమ్యూనిస్టులను ఎదుర్కొనగా, ఇప్పుడు వీరు ఎవరికి వారే పోటీ చేస్తున్నారు.

ఖరారు జాబితా ప్రకారం 32 స్థానాలకు ముగ్గురేసి, 50 స్థానాలకు నలుగురేసి, 33 స్థానాలకు ఐదుగురు వంతునా, 11 స్థానాలకు ఆరుగురి వంతునా, రెండు స్థానాలకు ఏడుగురేసి పోటీ చేస్తున్నారు. ఉదాహరణకు నియోజక వర్గంలో తొమ్మిది మంది పోటీ చేస్తున్నారు. ఇంత పెద్ద పోటీ ఉన్నది ఈ ఒక్క స్థానమే. ఈ 9 మందిలోను ఏడుగురు ఇండిపెండెంట్ సభ్యులు.

కాంగ్రెసు పార్టీ అన్ని 133 స్థానాలకీ పోటీ చేస్తుండగా, మితవాద కమ్యూనిస్టులు 79 స్థానాలకు పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ తర్వాత ఇంతమందిని నిలబెట్టింది ఈ పార్టీయే.

అతివాద కమ్యూనిస్టు పార్టీ 74 మంది అభ్యర్థులను నిలబెట్టింది. వీరిలో 39 మంది కేరళ రక్షణ నిబంధనల క్రింద అరెస్టు కాబడిన వారు. ఎస్. ఎస్. పి. తరపున 29 మంది, ముస్లిం లీగు తరపున 15 మంది పోటీ చేస్తున్నారు.

ఎన్నికల సంఘం గుర్తించిన పార్టీల పరిస్థితి పై రీతిని ఉంది. గుర్తింపులేని పార్టీలు కూడ కొన్ని పోటీ చేస్తున్నాయి. వీటిలో కాంగ్రెస్ తిరుగుబాటుదారులు 61, జనసంఘం 16, స్వతంత్ర పార్టీ 15, రిపబ్లికన్ సోషలిస్టు పార్టీ 14, పి. ఎస్. పి. 7 స్థానాలకు అభ్యర్థులను నిలిపారు. రిపబ్లికన్, ఫార్వర్డ్ బ్లాక్, కర్షకులోలాలి పార్టీలు, మల్లాన్ కర్షక్ యూనియన్ ఎవరికీ వారు కొద్ది స్థానాలకు పోటీ చేస్తున్నారు. మిగతా వారు ఇండిపెండెంట్స్.

మితవాద కమ్యూనిస్టులు, ఆర్. ఎస్. పి., కొంత మంది ఇండిపెండెంట్స్ కలసి "వామపక్ష సమ్యక్య సంఘటన" పేరులో పోటీ చేస్తున్నారు.

అతివాదులు పి. ఎస్. పి., లో ఎన్నికల పొత్తు పెట్టుకున్నారు. అంతే కాక ముస్లిం లీగ్‌తో కూడ కొన్ని నియోజక వర్గాలకు సంబంధించి ఒక అంగీకారానికి వచ్చారు. కాంగ్రెస్ తరుపు బాటుదారులకు, ముస్లిం లీగుకు కూడా పొత్తు ఉంది.

43 నియోజక వర్గాలలో అతివాద, మితవాద కమ్యూనిస్టులు పరస్పరం పోటీ చేస్తున్నారు. అయినప్పటికీ 20 స్థానాలలోఅతివాదులకు మద్దతు ఇవ్వడానికి మితవాదులు సంసిద్ధతను తెలియజేశారు. ఇలా చేయడంలో వీరి లక్ష్యం కాంగ్రెస్‌ను ఓడించడమేనని మితవాద పక్ష నాయకులు ఒకరు అన్నారు. అతివాద కమ్యూనిస్టు డిప్యూటీ శ్రీ కె. అనిరుద్ధన్‌కు తన మద్దతు ఉంటుందని మితవాదులు ప్రకటించడం ఇందుకు ఉదాహరణ

నాలు పక్ష సమ్యక్య సంఘటన నాయకత్వాన పోటీ చేస్తున్న ఇండిపెండెంట్స్‌కు మితవాద కమ్యూనిస్టులు మద్దతు ఇస్తున్నారు. వీరిలో కొంత మందికి అతివాదులు కూడ మద్దతు ఇస్తామని తెలిపారు.

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. ఎం. ఎస్. నంబూద్రిపాడ్‌కు మితవాద కమ్యూనిస్టు పార్టీ పోటీ పెట్టింది. ఈయన పాల్‌ఘాట్ జిల్లాలోని పట్టాంబి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. కాని మాజీ ముఖ్యమంత్రి శ్రీ శంకర్‌తో పోటీ చేస్తున్న అతివాద నాయకుడు శ్రీ అనిరుద్ధన్‌కు మితవాదులు మద్దతు ఇస్తున్నారు.

ఈ విషయాన్ని నేడు మితవాద పక్ష కేంద్ర సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ గోవిందన్ నాయర్ నేడు వెల్లడిస్తూ, శ్రీ శంకర్‌కు తాము పోటీ పెట్టక పోవడానికి కారణం అక్కడ పోట్లను చీల్చి కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం కల్పించడం యిష్టం లేకపోవడమన్నారు.

అయితే, ముస్లిం లీగ్‌తో ఎన్నికల పొత్తు కుదుర్చుకుని, అనేకచోట్ల మితవాదులపై ముస్లిం లీగ్ అభ్యర్థులను మద్దతునేసే శ్రీ నంబూద్రిపాడ్ విధానం సరియైనది కానందున అయనపై పోటీ పెట్టారట.

అమలాపురం ఉప ఎన్నిక

ఉధృతంగా ప్రచారం

(స్వకీయ విలేకరి)

అమలాపురం, ఫిబ్రవరి 14— అమలాపురం నియోజకవర్గం ఉప ఎన్నిక ఈ 48 గంటలలో (ఫిబ్రవరి 16 వ తేదీన) జరగనున్నదనగా పోటీదార్లందరి తరపున ప్రచారం ఉధృతమైంది.

కాంగ్రెసుపార్టీ తరపున శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి (ముఖ్యమంత్రి) పి. తిమ్మారెడ్డి (పి. సి. సి. అధ్యక్షులు) ఎ. సి. సుబ్బారెడ్డి (పబ్లిక్ వర్క్సు మంత్రి) సూకల రామచంద్రారెడ్డి (రెవిన్యూ మంత్రి) తోటరామస్వామి (సహకార మంత్రి) బి. ఎస్. మూర్తి (కేంద్ర మంత్రి) ప్రభృతులు ప్రచారానికి రాగా, ఇతర పక్షాల తరపున శ్రీయుతులు గౌతు లచ్చన్న (స్వతంత్ర పార్టీ) వావిలాల గోపాలకృష్ణయ్య (ఎం. ఎల్. ఏ (ప్రభృతులు ప్రచారం చేశారు. మైకులు, బుర్రకథలు, సైకిల్ పూరేగింపులు విరివిగా జరుగుతున్నాయి.

తూర్పు గోదావరి జిల్లా నాయకులు, సహకార మంత్రి శ్రీ తోట రామస్వామిగారు మూడు రోజులు నియోజకవర్గం అంతటా పర్యటించారు. కరప, పిఠాపురం, జగ్గంపేట, పెద్దాపురం, పిఠాపురం, అంబాజీపేట, చింతపల్లి, మాడుపల్లి, పసుపల్లి గ్రామాలలో బహిరంగ సభలు జరిపి కాంగ్రెసుకు ఓటు వేయవలసిన అవసరాలను వివరించారు.

జిల్లా పరిషత్తు హైస్కూలులో జరిగినసభలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ, అధికార పక్షం విధానాలు సరికాదన్నది అమలాపురం వోటర్లు నిరూపించాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు శాసన సభలో గట్టి ప్రతిపక్షం వుండాలన్నారు. శ్రీయుతులు కె. రాఘవులు, అల్లూరి వెంకట్రామరాజు, సారెళ్ల రామారావు, బి. వి. రమణ (రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ అధ్యక్షులు) కె. వెంకటరత్నం కూడా ఈ సభలో ప్రసంగించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు 8—9 తేదీలలో ముక్తేశ్వరం, పిలిస, అమలాపురం, అంబాజీపేట వగైరా చోట్ల బహిరంగ సభలలో ప్రసంగించారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కృష్ణం రాజబహద్దర్, పరిషత్తు అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరావు, గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు మేదూరి నాగేశ్వరరావు ప్రభృతులు కూడా ముఖ్యమంత్రితోపాటు అయా సభలలో ప్రసంగించారు. కాంగ్రెసు పార్టీకి ఒక నియమావళి, ఒక క్రమ శిక్షణ, ఒక పద్ధతి కలదని, స్వతంత్ర అభ్యర్థిని బలపరచే వారికి అలాంటివి లేవని అన్నారు. జనరల్ ఎన్నికలలో ఓడిన కాంగ్రెసు వారికే ఉప ఎన్నికలలో నిలబడే అవకాశం ఇవ్వడమనేది కాంగ్రెసు సాంప్రదాయంగా వుందన్నారు. కనుకనే కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నడింపల్లి రామభద్రరాజును గెలిపించాలని విజ్ఞప్తిచేశారు.

ఆంధ్ర ప్రదేశ్ సర్వీసు ఉద్యోగార్థుల, పూర్వ కారుల సభల్లో కూడా ముఖ్యమంత్రి ప్రసంగించారు.

అమలాపురం జిల్లా పరిషత్తు హైస్కూలులో జరిగిన సభలో స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గౌతులచ్చన్న ప్రసంగిస్తూ, స్వతంత్ర అభ్యర్థి కూచి మంచి వెంకటరత్నంగారిని బలపరచవలసిన అవసరాన్ని వివరించారు. కాంగ్రెసు ప్రభుత్వ విధానాలవల్ల ప్రజలకు కలిగిన చిక్కులను వివరించి, ప్రతి పక్షాన్ని బలపరచాలని కోరారు.

—o—

థియొసాఫికల్ సొసైటి సమావేశాల ప్రారంభం

రాజమండ్రి, ఫిబ్రవరి 14 ఆంధ్ర థియొసాఫికల్ సొసైటీ యొక్క (రెండురోజుల పాటు జరిగే) సమావేశం నిన్న అబ్బి మత్రగం ధాలనుండి జరిపిన ప్రార్థనతో నాతంవారి సత్రంలో ప్రారంభమైంది. ఈ సమావేశానికి మొత్తం ఆంధ్రప్రదేశ్‌నుంచి వచ్చిన నూరు మంది అతిథులను, ముఖ్య అతిథి శ్రీ రాజాబర్నర్‌ను స్వాగతసంఘం చైర్మన్ శ్రీ పైడివెంకట నారాయణ ఆహ్వానించారు.

అడయార్, రాజస్థాన్, ఉజ్జయిని, ఉత్తర ప్రదేశ్, వారణాసి, పతేపూర్, బెంగాల్, కలకత్తా, మద్రాసు యూనిట్లనుండి వచ్చిన శుభాకాంక్ష సందేశాలను శ్రీ తాళ్లూరి రామకృష్ణరావు చదివారు.

ఈ సమావేశంలో శ్రీ అమరాల రామారావుకు సన్మానం జరిగింది.

శ్రీ కృష్ణమాచారి (రిటైర్డ్ టీచరు, మదనపల్లి) "జీవితం" పైన ఒక ఉపన్యాసం ఇచ్చారు.



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad, Phone; Vijayawada: 272 & 2660.

బయట ప్రతిరోజూ చురుకుగా ఉండటం ముఖ్యం...

టినోపాల్ అదనపు తెల్లదనం ఇస్తుంది—

తెల్ల బట్టలకు మరింత అందం చేకూరుస్తుంది

అందరూ ఆమెను మెచ్చుకుంటారంటే ఆశ్చర్యమేముంది! బ్యాట్ మింటన్ ఆడటంలో ఆమె ఎంతో చాకచక్యం ప్రదర్శిస్తుంది. ధరించే దుస్తుల్లో ఎంతో శ్రద్ధ చూపుతుంది. ప్రతిరోజూ ఆమె బట్టలు ఎంతో చక్కగా ఉంటయ్యి—టినోపాల్‌తో ఎంత అందంగా తెల్లగా ఉంటయ్యని!

ఆరుసార్లు మూడించేటప్పుడు మీ తెల్ల బట్టలకు కొద్ది టినోపాల్ కలిపితే ఎంతో అద్భుతమైన వ్యత్యాసం కలుగుతుంది—చొక్కాలు, చీరలు, రవికలు, తువ్వాళ్ళు, పిల్లల బట్టలు—అన్నిటికీ. అయితే దీనికి ఖర్చెంత? బట్టకు ఒక్క పైసా కూడా కాదు! అందమైన తెల్ల బట్టలకోసం ప్రతిరోజూ టినోపాల్ వాడండి! ప్రతిచోటా చురుకైన వాళ్ళు ఎన్నుకునేది దీన్నే. టినోపాల్ నూలు బట్టలకైనా, మరే బట్టలకైనా ఏవిధమైన హానీ చేయదు. ఎందుకంటే ఇది ఆధునిక సైంటిఫిక్ పద్ధతిలో తెల్లబట్టలకు అదనపు తెల్లదనం ఇస్తుంది.

టినోపాల్, జి.ఆర్.గైజిగి
ఎస్.ఎ.ఆర్. సర్టిఫికేట్‌వారి రిజిస్టర్డు
వేళుంతిన ట్రేడ్ మార్కు.

సుహృద్ గైజిగి లిమిటెడ్.
పి. బి. బాక్స్ 865 బొంబాయి-1. బి.ఆర్.

Shripi SGT 178 Tel